కేఆర్ఎంబీలో పల్నాడు ప్రాజెక్టుపై ప్రభుత్వం ప్రశ్నించలేదు: హరీశ్



హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్‌లో నిర్వహించిన కేఆర్ఎంబీ సమావేశంలో ప్రభుత్వం పల్నాడు వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టుపై ప్రశ్నించలేదని భారాస శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. "నాగార్జునసాగర్ జలాలను తరలించేందుకు ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న పల్నాడు వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టుపై కేఆర్ఎంబీలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఫిర్యాదు చేయలేదు. ఏపీ ప్రాజెక్టును అడ్డుకునేందుకు ఎందుకు గళమెత్తలేదు. ఇటీవల దిల్లీ వేదికగా జరిగిన సమావేశంలోనూ గోదావరి జలాలను తరలించే బనకచర్ల ప్రాజెక్టుపై నిలదీయలేదు. నాడైనా, నేడైనా నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం చేస్తున్నది కాంగ్రెస్సే" అని హరీశ్‌రావు స్పష్టంచేశారు.



- విషవాయువులు పీల్చి ముగ్గురు కార్మికుల మృతి బాధాకరం..!
- ఎస్‌టీపీల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరిక..
- నిర్వాహకులతో త్వరలో ప్రత్యేక సమావేశం.. భద్రతా ప్రమాణాలపై దిశానిర్దేశం..
- బాచుపల్లిలో ఎస్‌టీపీ ట్యాంకులో విషవాయువులు పీల్చి ముగ్గురు కార్మికుల దుర్మరణంపై కమిషనర్ దిగ్ధ్రాంతి..
- ఒకరిని కాపాడే ప్రయత్నంలో ఒకరి తర్వాత ఒకరు ట్యాంకులోకి దిగి ప్రాణాలు కోల్పోవడం బాధాకరం..
- దినేష్ ఆరిక్ అపార్ట్‌మెంట్, ఏపీఆర్ ఎన్‌క్లేవ్‌లో ప్రమాద స్థలాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్..
- ఎస్‌టీపీల నిర్వహణ బాధ్యతలను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించి చేతులు దులుపుకోవద్దని గేటెడ్ కమ్యూనిటీలకు హెచ్చరిక..
- వెంటిలేషన్, విషవాయువుల నియంత్రణ, శ్వాస రక్షణ పరికరాలు, శిక్షణ పొందిన కార్మికుల వినియోగం తప్పనిసరి..
- ఎస్‌టీపీల నిర్వాహకులతో త్వరలో ప్రత్యేక సమావేశం.. నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టీకరణ..



బాచుపల్లి ఎస్‌టీపీ ప్రమాద స్థలాన్ని సందర్శించిన
హైడ్రా కమిషనర్ రంగనాథ్.!





సిఎంసి బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 25: బాచుపల్లి ఎస్‌టీపీ ట్యాంకులు శుభ్రపరిచే క్రమంలో ముగ్గురు కార్మికుల ప్రాణాలను బలిగొన్న ప్రమాద ఘటనపైహైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ తీవ్రంగా స్పందించారు.. బుధవారం బాచుపల్లిలోని ప్రమాద ఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.. మురుగునీటి శుద్ధి కోసం ఏర్పాటు చేసిన ట్యాంకులే కార్మికుల పాలిట మృత్యుకూపాలుగా మారడం బాధాకరమని దిగ్ధ్రాంతి వ్యక్తం చేశారు.. బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న.. ఈ దుర్ఘటన నేపథ్యంలో బుధవారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఘటనాస్థలాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును హైడ్రా, సీఎంసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఒకరి తర్వాత ఒకరుగా ముగ్గురు కార్మికులు ఎస్‌టీపీ ట్యాంకులోకి దిగి ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్పష్టం చేశారు.. అనంతరం మీడియాతో మాట్లాడిన కమిషనర్.. నగరంలో ఎస్‌టీపీల నిర్వహణలో ఎలాంటి అలసత్వం ఉండకూడదని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం ఎస్‌టీపీలను ఏర్పాటు చేయడంతో పాటు వాటి నిర్వహణ కూడా సక్రమంగా జరిగేలా చూడాలని సూచించారు. నిర్వహణ బాధ్యతలను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించామని, ఇక తమ బాధ్యత పూర్తయిందని గేటెడ్ కమ్యూనిటీలు భావించరాదని హెచ్చరించారు. నిర్వహణ బాధ్యతలు తీసుకున్న ఏజెన్సీలు కూడా, కేవలం శుభ్రపరిచే పనులకే పరిమితం కాకుండా, ఎస్‌టీపీ నిర్వహణకు తగిన వాతావరణం అనుకూలంగా ఉందా..? మురుగునీరు ఎంతమేర శుద్ధి అవుతోంది..? శుద్ధి చేసిన నీరు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉందా..? అనే అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.. ఈ కీలక అంశాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు..

-5లో

2 ఎమ్మెల్సీ స్థానాల్లో 11.89 లక్షల మంది ఓటర్లు

- మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్: 5,68,105 మంది
- వరంగల్-ఖమ్మం-నల్గొండ: 6,21,086 మంది
- ముసాయిదా జాబితా విడుదల.. డిసెంబరు 10 వరకు అభ్యంతరాలు



హైదరాబాద్ పెన్ పవర్: మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ల ముసాయిదా జాబితాను బుధవారం విడుదల చేశారు. రెండు నియోజకవర్గాల్లో కలిపి 11,89,191 మంది ఓటర్లను ముసాయిదా జాబితాలో చేర్చారు. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పరిధిలో పట్టభద్రుల నుంచి మొత్తం 5,99,419 దరఖాస్తులు రాగా 5,68,105 మందిని ముసాయిదా జాబితాలో చేర్చారు. 31,314 మందిని అనర్హులని తేల్చారు. అర్హులైన ఓటర్లలో 3,36,668 మంది పురుషులు, 2,31,433 మంది మహిళలు, నలుగురు ఇతరులు ఉన్నారు. ఈ నియోజకవర్గం పరిధిలో 809 పోలింగ్ కేంద్రాలుంటాయి. వరంగల్-ఖమ్మం-నల్గొండ పరిధిలో 6,70,407 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 6,21,086 మందిని ముసాయిదాలో పొందుపరిచారు. 49,321 మంది దరఖాస్తులను తిరస్కరించారు.ఓటర్లలో 3,73,984 మంది పురుషులు, 2,47,095 మంది మహిళలు, ఏడుగురు ఇతరులు ఉన్నారు. ఈ నియోజకవర్గం పరిధిలో 894 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ముసాయిదా జాబితాను

-6లో



రూ.1,100 కోట్లతో గోదావరి పుష్కరాలకు ఏర్పాట్లు

అవసరమైతే అదనంగానూ నిధులిస్తాం: మంత్రి పొంగులేటి

హైదరాబాద్ పెన్ పవర్: రాష్ట్రవ్యాప్తంగా గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం రూ.1,100 కోట్లు కేటాయించిందని, అవసరమైతే మరిన్ని నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న ఆలయాలను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. బుధవారం మంత్రి భద్రాచలంలో పర్యటించారు. రంగనాయకులగుట్ట వద్ద రూ.5.45 కోట్లతో చేపట్టనున్న తాగునీటి రిజర్వాయర్, బోర్లు, పైపులైన్లు, పంపుల పనులకు, ఘాట్ వద్ద మరుగుదొడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. నూతన మార్కెట్‌లో రూ.కోటితో నిర్మించనున్న గిరిజన బహుళ ప్రయోజన మార్కెట్‌కు శంకుస్థాపన చేశారు. రామాలయాన్ని సందర్శించి ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించారు. అక్కడి ఉత్తర ద్వారం వద్ద శిలకు పూజలు చేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో పుష్కరాల పనులపై సమీక్ష నిర్వహించారు. డిసెంబరు 19న తెప్పోత్సవం, 20న ముక్కోటి మహోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రామాలయం అభివృద్ధికి రూ.300 కోట్లు కేటాయించామని, అవసరమైతే అదనంగా నిధులు ఇస్తామన్నారు. మంత్రి వెంట ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీఓ రాహుల్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు కార్మికుల మృతిపై..
"హెచ్ఆర్‌సీ" సుమోటోగా విచారణ..

బాచుపల్లి ఎస్‌టీపీ ప్రమాద ఘటనపై "ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్‌కు" నోటీసులు..

-6లో

- విషవాయువులు పీల్చి ముగ్గురు కార్మికుల మృతి బాధాకరం..!
- ఎస్‌టీపీల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరిక..
- నిర్వాహకులతో త్వరలో ప్రత్యేక సమావేశం.. భద్రతా ప్రమాణాలపై దిశానిర్దేశం..
- బాచుపల్లిలో ఎస్‌టీపీ ట్యాంకులో విషవాయువులు పీల్చి ముగ్గురు కార్మికుల దుర్మరణంపై కమిషనర్ దిగ్ర్భాంతి..
- ఒకరిని కాపాడే ప్రయత్నంలో ఒకరి తర్వాత ఒకరు ట్యాంకులోకి దిగి ప్రాణాలు కోల్పోవడం బాధాకరం..
- దినేష్ ఆరిక్ అపార్ట్‌మెంట్, ఏపీఆర్ ఎన్‌క్లేవ్‌లో ప్రమాద స్థలాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్..
- ఎస్‌టీపీల నిర్వహణ బాధ్యతలను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించి చేతులు దులుపుకోవద్దని గేటెడ్ కమ్యూనిటీలకు హెచ్చరిక..
- వెంటిలేషన్, విషవాయువుల నియంత్రణ, శ్వాస రక్షణ పరికరాలు, శిక్షణ పొందిన కార్మికుల వినియోగం తప్పనిసరి..
- ఎస్‌టీపీల నిర్వాహకులతో త్వరలో ప్రత్యేక సమావేశం.. నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టీకరణ..



బాచుపల్లి ఎస్‌టీపీ ప్రమాద స్థలాన్ని సందర్శించిన హైడ్రా కమిషనర్ ఏ.వి రంగనాథ్..

బాచుపల్లి ఎస్‌టీపీ ప్రమాద స్థలాన్ని సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.!



ఎస్టీపి సంపు..

సిఎంసి బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 25: బాచుపల్లి ఎస్‌టీపీ ట్యాంకులు శుభ్రపరిచే క్రమంలో ముగ్గురు కార్మికుల ప్రాణాలను బలిగొన్న ప్రమాద ఘటనపైహైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ తీవ్రంగా స్పందించారు.. బుధవారం బాచుపల్లిలోని ప్రమాద ఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.. మురుగునీటి శుద్ధి కోసం ఏర్పాటు చేసిన ట్యాంకులే కార్మికుల పాలిట మృత్యుకూపాలుగా మారడం బాధాకరమని దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు.. బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న.. ఈ దుర్ఘటన నేపథ్యంలో బుధవారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఘటనాస్థలాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును హైడ్రా, సీఎంసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఒకరి తర్వాత ఒకరుగా ముగ్గురు కార్మికులు ఎస్‌టీపీ ట్యాంకులోకి దిగి ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్పష్టం చేశారు.. అనంతరం మీడియాతో మాట్లాడిన కమిషనర్.. నగరంలో ఎస్‌టీపీల నిర్వహణలో ఎలాంటి అలసత్వం ఉండకూడదని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం ఎస్‌టీపీలను ఏర్పాటు చేయడంతో పాటు వాటి నిర్వహణ కూడా సక్రమంగా జరిగేలా చూడాలని సూచించారు. నిర్వహణ బాధ్యతలను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించామని, ఇక తమ బాధ్యత పూర్తయిందని గేటెడ్ కమ్యూనిటీలు భావించరాదని హెచ్చరించారు. నిర్వహణ బాధ్యతలు తీసుకున్న ఏజెన్సీలు కూడా, కేవలం శుభ్రపరిచే పనులకే పరిమితం కాకుండా, ఎస్‌టీపీ నిర్వహణకు తగిన వాతావరణం అనుకూలంగా ఉందా..? మురుగునీరు ఎంతమేర శుద్ధి అవుతోంది..? శుద్ధి చేసిన నీరు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉందా..? అనే అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.. ఈ కీలక అంశాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు..



ఎస్టీపిలు భద్రతా ప్రమాణాలకు లోబడి ఉండాలి..

బాచుపల్లిలో జరిగిన ప్రమాదం నేపథ్యంలో సెప్టిక్ ట్యాంకులు, ఎస్‌టీపీల నిర్మాణం, వెంటిలేషన్ వ్యవస్థ, నిర్వహణ భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సూచించారు.. ట్యాంకుల్లో ప్రమాదకర విషవాయువులు పేరుకుపోకుండా సరైన వెంటిలేషన్, వాయువులు బయటకు వెళ్లే ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు.. సులభంగా శుభ్రపరిచేందుకు వీలుగా ఎస్‌టీపీల నిర్మాణం చేపట్టాలన్నారు.. ట్యాంకుల్లో విషవాయువులు పేరుకుపోయిన సమయంలో ఎలాంటి రక్షణ పరికరాలు లేకుండా లోపలికి దిగడం ప్రాణాపాయమని హెచ్చరించారు.

ఎస్‌టీపీల శుభ్రపరిచే పనులు చేపట్టే కార్మికులు తగిన శిక్షణ పొందినవారై ఉండాలని, ప్రాణవాయువు అందించే బ్రీతింగ్ అపరేటస్ సెట్లు, వంటి శ్వాస రక్షణ పరికరాలను వినియోగించేలా చూడాల్సిన బాధ్యత నిర్వాహకుల దేనని స్పష్టం చేశారు. ప్రమాద సమయంలో ఒకరిని కాపాడేందుకు మరొకరు లోపలికి దిగడం వల్ల ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి అత్యంత విషాదకరమని పేర్కొంటూ, ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు..



సంపును పరిశీలిస్తున్న కమిషనర్ రంగనాథ్..



నిర్వాహకులతో త్వరలో ప్రత్యేక సమావేశం..!

నగరంలోని ఎస్‌టీపీల నిర్వహణలో లోపాలను నియంత్రించేందుకు చర్యలు చేపడుతున్నామని హైడ్రా కమిషనర్ వెల్లడించారు.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్‌టీపీల నిర్వహణపై తనిఖీలను ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో ఎస్‌టీపీల నిర్వాహకులు, సంబంధిత ఏజెన్సీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నిబంధనలు, భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించడంతోపాటు, నిర్వహణ బాధ్యతలపై దిశానిర్దేశం చేస్తామని చెప్పారు. ప్రమాదానికి సంబంధించిన ప్రాథమిక వివరాల ప్రకారం.. దినేష్ ఆరిక్ అపార్ట్‌మెంట్ అసోసియేషన్‌కు, హెచ్ఆర్ ఇన్ఫిరో సంస్థకు మధ్య సెప్టిక్ ట్యాంక్, ఎస్‌టీపీ నిర్వహణ, శుభ్రపరిచే పనులకు సంబంధించి ఒప్పందం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే కార్మికులు ట్యాంకులోకి దిగే సమయంలో భద్రతా ప్రమాణాలు పాటించారా..? అవసరమైన రక్షణ పరికరాలు అందుబాటులో ఉన్నాయా..? ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు ఏమిటి..? నిర్వహణ సంస్థది, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ నిర్లక్ష్యం ఏమైనా ఉందా..? అనే అంశాలపై విచారణ కొనసాగుతోందని, ఈ ఘటనపై పోలీసులు ఇప్పటికే క్రిమినల్ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే.. ఈ సందర్శనలో హైడ్రా కమిషనర్‌తో పాటు, హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య, డీఎఫ్‌వో గౌతమ్, ఎస్ఎఫ్‌వో శ్రీనివాస్‌తో పాటు సీఎంసీ అధికారులు కూడా ప్రమాద స్థలాన్ని పరిశీలించారు..



ఎస్టీపీ మృతులపై హెచ్ఆర్సీ సుమోటోగా విచారణ..

➤ ప్రభుత్వ సంబంధిత శాకలకు, జిల్లా కలెక్టర్‌కు నోటీసులు..

ముగ్గురు కార్మికుల మృతిపై..

"హెచ్ఆర్సీ" సుమోటోగా విచారణ..

బాచుపల్లి ఎస్‌టీపీ ప్రమాద ఘటనపై "ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్‌కు" నోటీసులు..

- మున్సిపల్ శాఖ ప్రభుత్వ కార్యదర్శికి సమగ్ర నివేదిక ఇవ్వాల ఆదేశం..
- జిల్లా కలెక్టర్ నుండి, ప్రమాద పరిస్థితులపై వివరణ కోరిన కమిషన్..
- అపార్ట్‌మెంట్ యాజమాన్యం, కాంట్రాక్టర్ బాధ్యతలపై ఆరా తీస్తున్న హెచ్ఆర్సి..
- మృతుల కుటుంబాలకు పరిహారం, బాధ్యులపై చర్యల వివరాలు కోరుతూ డిసెంబర్ 22కు విచారణ వాయిదా..

TELANGANA HUMAN RIGHTS COMMISSION
Gruhakalpa Complex, MJ Road, Nampally, Hyderabad-500 001.

Ph. No. 040-24601572 Fax: 040-24601573

Present: Dr. Justice Shameem Akther, Hon'ble Chairperson,

SR No. 4906 of 2026 **HRC No. 4941 of 2026** **Dt.25.11.2026**

The Commission has gone through the newspaper reports published today, i.e., 25.11.2026, regarding the tragic death of three workers while cleaning a septic tank / Sewage Treatment Plant (STP) sump at Dinesh Auric Apartments, Bachupally, Hyderabad, allegedly due to inhalation of poisonous gases.

The incident has been reported in the following newspapers:

1. **Andhra Jyothi** సెప్టిక్ ట్యాంక్‌లో మునిగి ముగ్గురి మృతి
2. **Sakshi** ఎస్టీపీ సంపసింది – ఊపిరికి వచ్చిన ముగ్గురు యువకుల మృత్యువాత
3. **The Hindu** *3 workers die after entering septic tank*
4. **Deccan Chronicle** – *3 people enter septic tank for cleaning, die of asphyxiation*
5. **Eenadu** ముగ్గురిని బలిగొన్న మృత్యుకూపం
6. **Times of India** *3 workers suffocate to death in septic tank at city complex; contractor held*
7. **Disha** ముగ్గురు మృతి – సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేస్తూ..

The reports indicate that three workers allegedly lost their lives while cleaning the septic tank/STP sump, reportedly in the absence of adequate safety precautions and protective equipment. The incident raises serious concerns regarding the safety, dignity and protection of sanitation workers and the alleged violation of prescribed safety norms while undertaking hazardous cleaning operations.

The Commission, therefore, takes suo-motu cognizance of the matter and calls for a detailed reports from 1) **The Secretary to Government, Municipal Administration & Urban Development Department, Telangana –** to report on the circumstances leading to the incident; the safety measures and regulations applicable to cleaning of septic tanks/STP sumps; the responsibility of the apartment management and contractor; the inspection/inquiry conducted; action taken against the persons responsible; and measures taken to prevent recurrence of such incidents and 2) **the District Collector & District Magistrate, Medchal–Malkajgiri District -** report on the circumstances leading to the deaths of the three workers; coordination and inquiry conducted by the concerned departments; details of relief, ex-gratia compensation and other assistance extended/ proposed to the bereaved families; and action taken to ensure the welfare of the families of the deceased.

For report, call on **22.12.2026 @ 11-00am.**

Sd/ x x x x
CHAIRPERSON

PSR/

// True Copy//

హెచ్ఆర్సీ నోటీసులో కీలక అంశాలు:

- బాచుపల్లి దినేష్ ఆరిక్ అపార్ట్‌మెంట్స్‌లో ముగ్గురు కార్మికుల మృతిపై కమిషన్ సుమోటోగా విచారణ చేపట్టింది.
- విషవాయువులు పీల్చడం వల్లే కార్మికులు మరణించినట్లు పత్రికా కథనాల్లో పేర్కొన్న అంశాలు పరిగణనలోకి..
- మున్సిపల్ శాఖ ప్రభుత్వ కార్యదర్శిని, సమగ్ర నివేదిక కోరిన హెచ్ఆర్సి..
- అపార్ట్‌మెంట్ యాజమాన్యం, కాంట్రాక్టర్ బాధ్యతలపై వివరణ కోరింది..
- మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌ను ప్రమాదంపై విచారణ, బాధిత కుటుంబాలకు పరిహారం..
- సహాయక చర్యల వివరాలు సమర్పించాలని ఆదేశించిన కమిషన్..
- తదుపరి విచారణకు డిసెంబర్ 22, 2026 ఉదయం 11 గంటలకు తేదీ ఖరారు చేసింది..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 25: బాచుపల్లిలోని దినేష్ ఆరిక్ అపార్ట్‌మెంట్స్‌లో సెప్టిక్ ట్యాంక్ మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్‌టీపీ) సంప్ శుభ్రం చేస్తూ విషవాయువులు పీల్చడంతో ముగ్గురు కార్మికులు మృత్యువాత పడిన ఘటనపై తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (టీజీహెచ్ఆర్సీ) తీవ్రంగా స్పందించింది. ఈ దుర్ఘటనకు సంబంధించిన పత్రికా కథనాలను పరిగణనలోకి తీసుకున్న కమిషన్.. ఈ వ్యవహారంపై సుమోటోగా విచారణ చేపట్టింది. కార్మికుల భద్రత, గౌరవప్రదమైన జీవన హక్కులు, ప్రమాదకరమైన పనుల్లో నిబంధనల ఉల్లంఘనపై ఆందోళన వ్యక్తం చేస్తూ సంబంధిత ఉన్నతాధికారుల నుంచి సమగ్ర నివేదికలు కోరింది.. నవంబర్ 25, 2026న జారీ చేసిన ఉత్తర్వుల్లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రభుత్వ కార్యదర్శి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్‌లను నివేదికలు సమర్పించాలని ఆదేశించింది. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, సెప్టిక్ ట్యాంకులు, ఎస్‌టీపీ సంప్‌ల శుభ్రతకు అనుసరించాల్సిన భద్రతా నిబంధనలు, అవసరమైన రక్షణ పరికరాల వినియోగం వంటి అంశాలపై వివరణ కోరింది.. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రభుత్వ కార్యదర్శి నుంచి.. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, సెప్టిక్ ట్యాంకులు, ఎస్‌టీపీ సంప్‌లను శుభ్రం చేసే సమయంలో అమలు చేయాల్సిన భద్రతా చర్యలు, నిబంధనల వివరాలు, అపార్ట్‌మెంట్ యాజమాన్యం, కాంట్రాక్టర్ బాధ్యతలు, ఇప్పటివరకు నిర్వహించిన తనిఖీలు, విచారణ వివరాలు, బాధ్యులపై తీసుకున్న చర్యలు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చేపట్టిన చర్యలపై సమగ్ర నివేదిక కోరింది.

అదేవిధంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ నుంచి ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, సంబంధిత శాఖలు నిర్వహించిన సమన్వయం, విచారణ వివరాలు, మృతుల కుటుంబాలకు అందించిన, ప్రతిపాదించిన ఎక్స్‌గ్రేషియా, ఇతర ఆర్థిక సహాయంతో పాటు బాధిత కుటుంబాల సంక్షేమానికి తీసుకున్న చర్యల వివరాలను సమర్పించాలని ఆదేశించింది.. ఈ కేసులో అటు ప్రభుత్వ శాఖల నుంచి, జిల్లా కలెక్టర్ నుంచి సమగ్ర నివేదికలు అందించాలని ఆదేశించిన కమిషన్.. తదుపరి విచారణను 2026 డిసెంబర్ 22వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్ణయించింది. కార్మికుల ప్రాణాలకు ముప్పు కలిగించే ప్రమాదకర శుభ్రత పనుల్లో భద్రతా ప్రమాణాల అమలు, సంబంధిత యాజమాన్యాలు, కాంట్రాక్టర్ల బాధ్యతలపై కమిషన్ కోరిన నివేదికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి..

2 ఎమ్మెల్సీ స్థానాల్లో 11.89 లక్షల మంది ఓటర్లు

-4 పేజి తరువాయి

https://ceotelangana.nic.iఅ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. దీనిపై డిసెంబరు 10 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదులకు అవకాశమిచ్చారు. 11 నుంచి మళ్లీ పట్టభద్రుల ఓటరు నమోదుకు కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చు. డిసెంబరు 30న ఓటర్ల తుది జాబితాను ప్రకటిస్తారు. ఆ తర్వాత కూడా ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్ రెడ్డి తెలిపారు. కొత్త ఓటు కోసం

ఫారం-18, ఓటరు తొలగింపునకు ఫారం-7, ముసాయిదా జాబితాలోని పేర్లలో సవరణకు ఫారం-8 ను ఉపయోగించాలని సీఈవో పేర్కొన్నారు.

నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి లబ్ధిదారుడి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ రాజర్షి షా

ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు.



హైదరాబాద్ పెన్ పవర్:

పట్టణంలోని నీలా నగర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన పసుపుల రాజు నూతన గృహాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించి, లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ నూతన గృహాన్ని పరిశీలించి, ఇంటి నిర్మాణ నాణ్యత, కల్పించిన వసతులను తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని చక్కటి గృహాన్ని నిర్మించుకున్న లబ్ధిదారుడిని అభినందించారు.జిల్లాలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి పక్కా ఇల్లు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా లబ్ధిదారుడు పసుపుల రాజు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తమ సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సాకారమైందని ఆనందం వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వానికి, సహకరించిన జిల్లా కలెక్టర్‌తో పాటు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీష్ గౌడ్, హౌసింగ్ ఈఈ నాసిర్, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించాలి..
దళిత/ గిరిజన వర్గాలపై దాడులను అరికట్టాలి!

మత్తు పదార్థాలు, అక్రమ బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలి -- జిల్లా ఎస్పీ గారికి. వీ=ర్రా నాయకుల విజ్ఞప్తి



హైదరాబాద్ పెన్ పవర్: ఆదిలాబాద్ జిల్లా ప్రజల భద్రత, యువత భవిష్యత్తు, దళితుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా వీ=ర్రా నాయకులు ఈరోజు..

జిల్లా ఎస్పీ గారికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించి వినతిపత్రం అందజేశారు.జిల్లాలో గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, బెల్ట్ షాపులు, కల్తీ మద్యం, కల్తీ కల్లు విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కోరారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతినడమే కాకుండా, పేద కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా జిల్లాలో దళిత /గిరిజన సమాజంలోని వివిధ వర్గాల ప్రజలపై జరుగుతున్న దాడులు, కులవివక్ష, అవమానాలు, హత్యలు వంటి ఘటనలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు రక్షణ కల్పించాలని, వర్తించే సందర్భాల్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టాన్ని సమర్థంగా అమలు చేయాలని కోరారు.మత్తు పదార్థాలు లేని సమాజం.. కులవివక్ష లేని సమాజం.. భయంలేని జీవనం ప్రతి పౌరుడి హక్కు. ప్రజల ప్రాణాలు, యువత భవిష్యత్తు, దళితుల ఆత్మగౌరవ పరిరక్షణ విషయంలో వీ=ర్రా నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు.విజ్ఞప్తి చేసిన వారిలోకూడాల స్వామి మాదిగ

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుఅరెల్లి మల్లేష్ మాదిగ, అడ్వకేట్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర సీనియర్ నాయకులు అన్నపాగా అశోక్, కారెం రవి, దుబ్బాక సుభాష్ సిరిసిల్ల భూమయ్య, ఆరేపల్లి గణేష్, గోటుముక్కుల మధుకర్, చిట్టి రవి, గజ్జల అశోక్, రోడ్డ గంగన్న దాసరి అశోక్, కడదారపు భూమన్న, గోధుమల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

సైబర్ మోసాల పట్ల బ్యాంకు ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి
మానాజీపేటలో ఆర్థిక సమ్మిళిత పథకాల ప్రచార కార్యక్రమం



హైదరాబాద్ పెన్ పవర్:

ప్రభుత్వం అమలు చేస్తున్న జీవిత బీమా పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బ్యాంకు ఖాతాదారులు సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

బుధవారం ఘనపురం మండలం మానాజీపేట గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్థిక సమ్మిళిత పథకాల ప్రచార కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్‌తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మానాజీపేట గ్రామంలో ఇప్పటికే 80 శాతం మంది ప్రజలు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలను వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఆర్థిక సమ్మిళిత పథకాల అమలులో గ్రామం ఆదర్శంగా నిలవడం అభినందనీయమన్నారు.

ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా రూ.20 వార్షిక ప్రీమియంతో రూ.2 లక్షల ప్రమాద బీమా, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా రూ.436 వార్షిక ప్రీమియంతో రూ.2 లక్షల జీవిత బీమా పొందవచ్చని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాల్లో చేరాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా కుటుంబ జీవిత బీమా యోజనలో గ్రామానికి చెందిన 150 మంది ఇప్పటికే నమోదు చేసుకున్నారని, మిగిలిన వారు కూడా త్వరగా నమోదు చేసుకోవాలని కోరారు.ప్రస్తుత కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వారికి బ్యాంకులు రుణాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రైవేటు వ్యక్తుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తీసుకోకుండా బ్యాంకుల ద్వారా రుణాలు పొందాలని సూచించారు. బ్యాంకు ఖాతాదారులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింకులు క్లిక్ చేయడం, ఓటీపీలు ఇతరులకు తెలియజేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని తెలిపారు.

జిల్లాలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న సేవలను కలెక్టర్ ప్రశంసించారు. ప్రభుత్వ ఆసుపత్రికి రూ.2 కోట్ల సీఎస్ఆర్ నిధులతో సీటీ స్కాన్ యంత్రాన్ని అందించడం, పాఠశాల భవనాల నిర్మాణానికి రూ.కోటి మేర సహకారం అందించడం అభినందనీయమన్నారు. గ్రామంలో మిగిలిన 20 శాతం మందిని కూడా బీమా పథకాల పరిధిలోకి తీసుకురావాలని బ్యాంకు అధికారులకు సూచించారు.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్ మాట్లాడుతూ, ఆర్బీఐ ఆదేశాల మేరకు లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆర్థిక సమ్మిళిత పథకాల ప్రచార శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి బ్యాంకు ఖాతాదారుడు రీ-కేవైసీ పూర్తి చేసుకోవాలని, నిరుపయోగంగా ఉన్న ఖాతాలను సక్రమంగా వినియోగించాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

ఆర్బీఐ జనరల్ మేనేజర్ సుప్రభాత్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీజీఎం రవీంద్ర మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాల ప్రాముఖ్యతను వివరించారు. బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవడంతో పాటు ఆర్థిక అక్షరాస్యత పెంపొందించుకోవాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన వరలక్ష్మి, మల్లమ్మలకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కులను అందజేశారు. క్లెయిమ్ చేయని ఖాతాలకు సంబంధించి రూ.3.15 లక్షల చెక్కును మండల మహిళా సమాఖ్యకు అందించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.10 కోట్ల రుణాలకు సంబంధించిన చెక్కును పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, సర్పంచ్ శ్రీలత రాఘవేందర్, లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, బ్యాంకు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపు నిర్వహణకు అక్రమంగా అనుమతులు ఇచ్చిన ఆరుగురు విడిసి సభ్యులు అరెస్ట్.

ఆరుగురు విడిసి సభ్యులు రిమాండ్.
అనుమతులకు రూ.15 వేలు వసూలు చేసిన సభ్యులు.
అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్.
గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.
గుడిహత్నూర్ ఎస్సై ఎల్ శ్రీకాంత్



హైదరాబాద్ పెన్ పవర్: గుడిహత్నూర్ మండలంలోని మన్నూర్ గ్రామం సాయినగర్‌కు చెందిన సోలంకి మహేష్ ఎలాంటి అనుమతులు లేకుండా బెల్ట్ షాపు నిర్వహిస్తూ అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలో గుడిహత్నూర్ ఎస్ఐ ఎల్. శ్రీకాంత్ తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించి మహేష్‌ను అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

విచారణలో భాగంగా, గతంలో గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహించాలంటే గ్రామాభివృద్ధి పేరుతో రూ.15,000 చెల్లించాలని వీడిసి సభ్యులు ఆరుగురు వ్యక్తులు బెదిరించి బలవంతంగా వసూలు చేసినట్లు మహేష్ వెల్లడించాడు. ఈ మేరకు గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ కేసులో అక్రమంగా మద్యం విక్రయించిన వ్యక్తితో పాటు బెదిరించి డబ్బులు వసూలు చేసిన వీడిసి సభ్యులను ఆరుగురు వ్యక్తులు కలిపి మొత్తం ఏడుగురిని అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు.

నిందితుల వివరాలు:

1. సోలంకి మహేష్ (31), ం/శీ నారాయణ, సాయినగర్, మన్నూర్ గ్రామం, గుడిహత్నూర్ మండలం.
2. తెలంగే జ్ఞానేశ్వర్ (32), ం/శీ రాంచందర్, మన్నూర్ గ్రామం.
3. పూరి గజానంద్ (37), ం/శీ ప్రకాష్, సాయినగర్, మన్నూర్ గ్రామం.
4. బాబు ముండే (49), ం/శీ మారుతి, సాయినగర్, మన్నూర్ గ్రామం.
5. రాథోడ్ ఏకనాథ్ (45), ం/శీ నానా, సాయినగర్, మన్నూర్ గ్రామం.
6. కడం దిగంబర్ (55), ం/శీ విశ్వనాథ్, సాయినగర్, మన్నూర్ గ్రామం.
7. తెలంగ్ నారాయణ (40), ం/శీ రాంచందర్, సాయినగర్, మన్నూర్ గ్రామం.

ఈ కేసులో నిందితులందరినీ అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు, ఇందులో భాగంగా ఆరుగురు వీడిసి సభ్యులు రిమాండ్ కు తరలించినట్లు గుడిహత్నూర్ ఎస్ఐ ఎల్. శ్రీకాంత్ తెలిపారు.

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ప్రత్యేక కృషి చేస్తాం -- డాక్టర్ నరేష్ జాదవ్ గారు



హైదరాబాద్ పెన్ పవర్:

హైదరాబాద్‌లో ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గౌరవ శ్రీ సచిన్ సావంత్ గారిని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నూతన ఇన్‌చార్జ్ శ్రీ బి.ఎం. సందీప్ గారిని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేయడం, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయ నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. అలాగే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలు, పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషి, ప్రజా సమస్యల పరిష్కారం, ఆదిలాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న తీరును వివరించారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి గారు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి గారు, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ గారు, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ మంగేష్ దేవతాడే గారు, జిల్లా కాంగ్రెస్ కార్యాలయ ఇన్‌చార్జ్ గౌలి సంజీవ్ కుమార్ గారు, పలువురు జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం – మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ



పెన్ పవర్: బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ గారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ గారు మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం ఆలోచిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందనే నినాదంతో ప్రభుత్వం పనిచేస్తోందని, జై కిసాన్ అనే నినాదంతో రైతులకు అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు.రైతులు ఎలాంటి నష్టాలకు గురికాకుండా మార్కెట్ కమిటీ నిరంతరం వారి వెన్నంటే ఉంటుందని తెలిపారు. ప్రతిరోజూ పత్తి కొనుగోళ్లు ఆన్ లైన్ విధానంలో పారదర్శకంగా జరుగుతున్నాయని, కొనుగోలు పూర్తయిన వెంటనే మార్కెట్ ఫీజును నిబంధనల ప్రకారం జమ చేస్తున్నామని వివరించారు.గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మార్కెట్ ఫీజు ఏడు లక్షల రూపాయలు అధికంగా వసూలైందని తెలిపారు. కరువు ప్రభావంతో పంట దిగుబడులు తగ్గినప్పటికీ, జరిగిన కొనుగోళ్లపై మార్కెట్ ఫీజు వసూలు చేయడం జరిగిందని చెప్పారూ . మార్కెట్ కమిటీ తన పరిధిలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని పేర్కొన్నారు.రైతులకు ఎక్కడైనా అన్యాయం జరిగినా, తూకం విషయంలో ఎవరైనా మోసాలకు పాల్పడినా రైతులు వెంటనే మార్కెట్ కమిటీ దృష్టికి తీసుకురావాలని, అటువంటి ఫిర్యాదులపై తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలిటి మోహన్ రెడ్డి మార్కెట్ కమిటీ సభ్యులు జింగాల భోజన్న ఇట్టిడి సత్యనారాయణ రెడ్డి మునీశ్వర్ సోమన్న నడికుంటా అనిత కైలాష్ కుమార్ ఆత్రం నగేష్ మల్లెపూల విజయ్ నందకుమార్ ఎస్ కే యూసఫ్ కైలాస్ మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు

కెజిబివి కొత్తగూడను సందర్శించిన జిల్లా జిఇసిఒ విజయలక్ష్మి



హైదరాబాద్ పెన్ పవర్:

మహబూబాబాద్ కొత్తగూడ: జిల్లా జిఇసిఒ విజయలక్ష్మి మేడమ్ కెజిబివి కొత్తగూడ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్, ఎస్ఎస్సి విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా ప్రగతి, పరీక్షల సన్నద్ధత గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు

అనంతరం పాఠశాలలోని వంటగది, మరుగుదొడ్లు, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. పాఠశాలకు సంబంధించిన అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారుఅనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి, రాబోయే ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచనలు చేశారు.

విషవాయువు ఘటన బాధితులకు మున్సిపల్ చైర్మన్ అనిత పరామర్శ

ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు భరోసా



ఖమ్మం, పెన్ పవర్, నవంబర్ 25 :
ఖమ్మం: వరంగల్ ఎక్స్ రోడ్‌లో ప్రమాదవశాత్తు నైట్రోజన్ ఆక్సైడ్ వాయువు విడుదల కావడంతో పలువురు స్థానికులు అస్వస్థతకు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఘటన కలకలం రేపింది. బాధితులు ప్రస్తుతం వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ పోకబత్తిని పి. అనిత గారు ఆసుపత్రులను సందర్శించి చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ఆర్ఎస్ నగర్ కాలనీకి చెందిన టి. రమాదేవి గారిని ప్రత్యేకంగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న ఇతర బాధితులను సైతం కలిసి వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.

దాము చంద్రయ్యకు నివాళులర్పించిన మధుయాష్కి గౌడ్



ఎల్బీనగర్, పెన్ పవర్, నవంబర్ 25:కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా స్పోక్స్ పర్సన్ దాము మహేందర్ యాదవ్ తండ్రి దాము చంద్రయ్య దశదినకర్మ కార్యక్రమం బుధవారం నల్గొండ జిల్లా మునుగోడు మండలం కొంపల్లి గ్రామంలో జరిగింది. దశదినకర్మ కార్యక్రమానికి ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. చంద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహేందర్ యాదవ్ కుటుంబసభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చామకూరి సత్యం కన్నుమూత

ముత్తగూడెంలో పార్థివదేహానికి విప్లవ నివాళులర్పించిన జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్



ఖమ్మం,పెన్ పవర్, నవంబర్ 25: సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు, ముత్తగూడెంకు చెందిన చామకూరి సత్యం అనారోగ్యంతో మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల పార్టీ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. చామకూరి సత్యం మరణవార్త తెలుసుకున్న సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్ ముత్తగూడెంలోని ఆయన నివాసానికి చేరుకుని పార్థివదేహంపై పూలమాలలు వేసి ఘనంగా విప్లవ నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారుడు, ఏదులాపురం మున్సిపాలిటీ కమిటీ సభ్యుడు, ముత్తగూడెం నాయకుడు చామకూరి రవితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, నండ్ర ప్రసాద్, ఏదులాపురం మున్సిపాలిటీ కార్యదర్శి ఊరడి సుదర్శన్ రెడ్డి, రూరల్ మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, సీఐటీయూ జిల్లా నాయకులు పెరుమాళ్లపల్లి మోహన్ రావు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండం కరుణాకర్, వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ నాయకులు పొన్నం వెంకటరమణ, 20వ వార్డు కౌన్సిలర్ గూదే మల్లయ్య, ముత్తగూడెం శాఖ కార్యదర్శి రేగల్ల రామన్న, జానయ్య, భాస్కర్, యోహాను, బీఆర్ఎస్ మాజీ మండల కార్యదర్శి బెల్లం వేణు, సంగయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

నాగండ్ల శ్రీనివాసరావు దంపతుల మృతి తీవ్రంగా కలచివేసింది

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొండాపురంలో మృతుల కుటుంబ సభ్యులకు పరామర్శ



ఖమ్మం, పెన్ పవర్, నవంబర్ 25 :ఖమ్మం రూరల్ మండలం కొండాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నాగండ్ల శ్రీనివాసరావు, ఆయన సతీమణి రమాదేవి రెండు రోజుల వ్యవధిలో ఒకరి తర్వాత ఒకరు మృతి చెందడం తనను తీవ్రంగా కలచివేసిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం కొండాపురం గ్రామాన్ని సందర్శించిన మంత్రి పొంగులేటి, నాగండ్ల శ్రీనివాసరావు, రమాదేవి దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుమార్తెలు సౌజన్య--శరత్, స్రవంతి--అశోక్ చంద్రతో పాటు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాగండ్ల శ్రీనివాసరావుతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, ఆయన మృతి వ్యక్తిగతంగా తనకు తీరని లోటని పేర్కొన్నారు. దంపతుల మరణం ఆ కుటుంబానికి తీరని విషాదాన్ని మిగిల్చిందని విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా తన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం, పలువురు సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ జలహక్కులను ఆంధ్రాకు తాకట్టు పెట్టిన గత పాలకులు

కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు అన్యాయం చేశారు

బీఆర్ఎస్ పాలనపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర విమర్శలు

తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై మళ్లీ కదలిక తెచ్చాం



ఖమ్మం, పెన్ పవర్, నవంబర్ 25 : కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటాను గత బీఆర్ఎస్ పాలకులు ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేశారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. స్వప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. మంగళవారం పాలేరు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండాలో 25, 26, 27, 28 వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

578 టీఎంసీలకు బదులు 298 టీఎంసీలేనా?

2005లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న హరీశ్‌రావు తదితరులు కృష్ణా జలాల్లో తెలంగాణకు 578 టీఎంసీల వాటా రావాల్సి ఉండగా, కేవలం 298 టీఎంసీల నీళ్లు సరిపోతాయని అంగీకరించారని పొంగులేటి ఆరోపించారు. పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు సామర్థ్యాన్ని 11 వేల క్యూసెక్కుల నుంచి 40 వేల క్యూసెక్కులకు పైగా పెంచినా గత పాలకులు పట్టించుకోలేదన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం, పల్నాడు నీటి మళ్లింపు పథకాలకు కూడా గత బీఆర్ఎస్ పాలనలోనే అవకాశం కల్పించారని విమర్శించారు.

తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై మళ్లీ కదలిక

తొమ్మిదిన్నరేళ్లు అధికారంలో ఉన్న గత పాలకులు కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాల ప్రయోజనాలను విస్మరించారని మంత్రి మండిపడ్డారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా మహారాష్ట్ర ప్రభుత్వం తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ఎత్తును 145 అడుగుల నుంచి 148 అడుగులకు పెంచుకుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కేంద్ర మంత్రి, ప్రధానితో పాటు మహారాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి ప్రాజెక్టు అంశంపై చర్చించామని, నిలిచిపోయిన ఫైల్‌కు మళ్లీ కదలిక తీసుకొచ్చామని వెల్లడించారు.

బీఆర్ఎస్‌కు ప్రజలే గుణపాఠం చెబుతారు

తమ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ప్రజల ప్రయోజనాలను ఏ రాష్ట్రానికీ తాకట్టు పెట్టలేదని పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అబద్ధాల హరీశ్‌రావు, ట్విట్టర్ టిల్లు, ఫామ్‌హౌస్‌లోని శకుని మామ తమ ప్రభుత్వంపై కావాలనే విషం చిమ్ముతున్నారని వ్యాఖ్యానించారు. వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దివాకర టి.ఎస్., ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, కాంగ్రెస్ పార్టీ ఏదులాపురం అధ్యక్షుడు బానోత్ కిషోర్ నాయక్, స్థానిక కౌన్సిలర్లు దివ్య, నవీన్, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరంగల్ క్రాస్‌రోడ్డులో గ్యాస్ లీకేజీ కలకలం

- ఘాటైన రసాయన వాసనతో ఉక్కిరిబిక్కిరి.. ఆసుపత్రి పాలైన స్థానికులు
- భయంతో దుకాణాలు మూసివేసిన వ్యాపారులు
- ఘటనాస్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్



ఖమ్మం, పెన్ పవర్, నవంబర్ 25: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్డు ప్రాంతంలో గ్యాస్ లీకేజీ ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది. ఒక్కసారిగా వ్యాపించిన ఘాటైన రసాయన వాసనతో స్థానిక ప్రజలు, వ్యాపారులు ఉక్కిరిబిక్కిరయ్యారు. ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బందులు పడుతూ పలువురు అస్వస్థతకు గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.ఘాటైన వాసన వ్యాపించడంతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ముందుజాగ్రత్త చర్యగా వ్యాపారులు తమ దుకాణాలను మూసివేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అటుగా ప్రయాణించే వాహనదారులు సైతం ముక్కుకు కర్చీఫ్‌లు, మాస్కులు ధరించి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

జనరేటర్ నుంచే లీకేజీ జరిగిందా?

స్థానికంగా అందుతున్న సమాచారం ప్రకారం ఓ షెడ్డులో జనరేటర్ పనిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు రసాయన వాయువు లీకైనట్లు ప్రచారం జరుగుతోంది. అయితే అసలు లీకేజీకి కారణం ఏమిటి? ఏ రసాయనం వెలువడింది? అనే విషయాలు అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

రంగంలోకి దిగిన మున్సిపల్ అధికారులు

సమాచారం అందుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించి అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రయత్నించారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటమా?

జనసంచారం అధికంగా ఉండే వరంగల్ క్రాస్‌రోడ్డు ప్రాంతంలో ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రమాదకర రసాయనాల నిర్వహణలో నిర్లక్ష్యం ఉంటే ప్రజల ప్రాణాలకు ముప్పు తప్పదని పలువురు అభిప్రాయపడుతున్నారు. అధికారులు లీకేజీకి గల కారణాలను తక్షణమే గుర్తించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అస్వస్థతకు గురైన వారికి మెరుగైన వైద్యం అందించాలని స్థానికులు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

దేశంలోనే తొలిసారి...వాళ్లకు రక్షణగా కూటమి చట్టం



ఏపీలో పెట్టుబడిదారులకు భరోసా కల్పించేలా చంద్రబాబు ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకురానుంది. దేశంలోనే తొలిసారిగా ప్రతిపాదిస్తున్న ఈ పెట్టుబడుల పరిరక్షణ బిల్లును డిసెంబర్ 5 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం మారినా గతంలో కుదుర్చుకున్న పారిశ్రామిక ఒప్పందాలు, భూములు, రాయితీలకు రక్షణ కల్పించడం ఈ చట్టం ప్రధాన ఉద్దేశం.

ఏపీలో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సరి కొత్త చట్టాన్ని తీసుకుని వస్తోంది. ఇది దేశంలోనే తొలిసారి. ఇలాంటి చట్టం ఒకటి చేయాలన్న ఆలోచనతోనే కూటమి ప్రభుత్వం వినూత్నంగా ఆలోచన చేసింది. దీంతో రాష్ట్ర ప్రగతి ముడిపడి ఉండడం విశేషం. ఎందుకంటే ఏపీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు వస్తున్నారు. ఆయా ప్రాజెక్టులు గ్రౌండ్ అయి ఫలితాలు వచ్చేందుకు సమయం పడుతుంది. ఈలోగా ప్రభుత్వం మారితే ఇబ్బందులు వస్తాయి. అందువల్ల ప్రభుత్వ నిర్ణయాలకు స్థిరత్వం ఉండాలి. ఎక్కడైనా పెట్టుబడిదారులు ఇదే కోరుకుంటారు. ఇక దేశంలో చూస్తే వివిధ రాష్ట్రాల్లో గత ప్రభుత్వ విధానాలను ముఖ్యంగా రాష్ట్ర ప్రగతికి సంబంధించి కొనసాగించేందుకు చూస్తున్నారు. ఏపీలో మాత్రం పునస్సమీక్షకు గురి అవుతున్నాయి. అందుకే పెట్టుబడిదారులకు రక్షణ కవచంగా ఉండేందుకు కూటమి ప్రభుత్వం చట్టం తీసుకుని వస్తోంది.

కొత్త ఆలోచనగా :

ఇదిలా ఉంటే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిపాదించిన పెట్టుబడుల పరిరక్షణ చట్టం దేశంలోనే మొట్టమొదటిదిగా చెబుతున్నారు. ఇటీవలనే విశాఖపట్నంలో జరిగిన 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ చట్టాన్ని తీసుకురాబోతున్నట్లుగా ప్రకటించారు. ఇక డిసెంబర్ లో జరిగే ఏపీ అసెంబ్లీ శీతాకాల సమావేశాలలో ఈ చట్టం ఆమోదిస్తారని అంటున్నారు. దాంతో ఈ చట్టం గురించి అంతా ఆసక్తిని చూపిస్తున్నారు. విషయానికి వస్తే ఇంతదాకా ఏ రాష్ట్రంలోనూ కేంద్ర స్థాయిలోనూ ప్రభుత్వాలు మారినప్పుడు పారిశ్రామిక ఒప్పందాలను కాపాడేందుకు ప్రత్యేకంగా ఇలాంటి చట్టం లేదని తెలుస్తోంది. ఇక ఏపీలో ఈ చట్టాన్ని అమలు చేయడంతో పాటు దేశవ్యాప్తంగా పెట్టుబడిదారులలో విశ్వాసం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కూడా జాతీయ స్థాయిలో ఇలాంటి చట్టం తీసుకురావాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కూటమి ప్రభుత్వం సీఐఐ సదస్సు వేదికగా కోరింది.

చట్టంలో ఏముంది :

ఇదిలా ఉంటే డిసెంబర్ 5 నుంచి ఏపీ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాలలో ఈ బిల్లుని ప్రవేశపెడతారు అని అంటున్నారు. ఇక ఈ చట్టం గురించి ఆలోచించినపుడు సాధారణంగా ఒక రాష్ట్రంలో ప్రభుత్వం మారినప్పుడు గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయడం లేదా సమీక్షించడం వల్ల పారిశ్రామికవేత్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఈ రాజకీయ అనిశ్చితిని తొలగించి పెట్టుబడులకు శాశ్వత భరోసా కల్పించడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశంగా చెబుతున్నారు. ఇక ఈ చట్టం చేయడం ద్వారా ప్రధాన రక్షణల గురించి ఆలోచిస్తే కనుక రాష్ట్రంలో అధికార పార్టీ మారినా కొత్తగా వచ్చే ప్రభుత్వం పాత ప్రభుత్వం చేసుకున్న పారిశ్రామిక ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయడానికి వీలుండదు అని అంటున్నారు. అలాగే పరిశ్రమలకు ప్రభుత్వం కేటాయించిన భూములు, అలాగే భూమి, నీటి ధరలకు సంబంధించి ఇచ్చిన హామీలకు చట్టబద్ధమైన రక్షణ ఉంటుందని చెబుతున్నారు.

వాటికి గ్యారంటీ :

అదే విధంగా ఏపీలో ఆయా పరిశ్రమల స్థాపన సమయంలో ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక ఆర్థికేతర రాయితీలు కానీ మౌలిక సదుపాయాల కల్పన హామీలు కచ్చితంగా అమలయ్యేలా ఈ చట్టం చూస్తుందని అంటున్నారు. అలాగే పరిశ్రమలకు ఇవ్వాల్సిన ప్రోత్సాహక నిధులు సకాలంలో అందేలా ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతా విధానాన్ని కూడా కూటమి ప్రభుత్వం జతచేస్తోంది. ఒక విధంగా చూస్తే రాజకీయ కారణాలతో పరిశ్రమలపై వేధింపులు లేకుండా అనుమతుల విషయంలో పారదర్శకత ఉండేలా ఈ చట్టం రక్షణ కవచంలా పనిచేస్తుందని అంటున్నారు. అదే సమయంలో ఈ చట్టం కింద రక్షణ పొందే కంపెనీలకు కొన్ని నిబంధనలు కూడా ఉంటాయని అంటున్నారు. తమకు కేటాయించిన భూమిని కేవలం ఆమోదించిన ప్రాజెక్టు అవసరాలకు మాత్రమే వారు వినియోగించాల్సి ఉంటుంది. ఇక నిర్దేశించిన గడువులోగా ప్రాజెక్టులను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఒక వేళ కంపెనీలు నిబంధనలను ఉల్లంఘిస్తే ప్రభుత్వం భూ కేటాయింపులను రద్దు చేసే అధికారం కూడా ఈ చట్టంలో పొందుపరుస్తున్నారు. మొత్తానికి ప్రభుత్వం మారినపుడల్లా పెట్టుబడులు వెనక్కి మళ్ళిపోయే విధంగా ఉండే రాజకీయ సయ్యాట నుంచి ఈ చట్టం రక్షణ కల్పిస్తుంది అని అంటున్నారు.

10 లక్షల మందితో 'మైటీడీపీ' యాప్ సరికొత్త రికార్డు.. లోకేశ్ డిజిటల్ వ్యూహం



నారా లోకేశ్ రూపొందించిన మైటీడీపీ యాప్‌లో 10 లక్షల మంది క్రియాశీలక కార్యకర్తలు చేరినట్లు టీడీపీ ప్రకటించింది. పార్టీ కార్యక్రమాలు, కార్యకర్తలకు టాస్క్‌లు, శిక్షణ, హాజరు నమోదు వంటి సేవలను ఈ యాప్ ద్వారా అందిస్తోంది. ఫేస్ రికగ్నిషన్‌తో నాయకులతో దిగిన ఫొటోలను కార్యకర్తల ప్రొఫైళ్లకు జోడించే టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ వినూత్న ఆలోచనకు ప్రతిరూపమైన మైటీడీపీ యాప్ పది లక్షల మంది క్రియాశీలక కార్యకర్తలతో సరికొత్త రికార్డు సృష్టించింది. సాంకేతిక పరిజ్ఞానంతో కార్యకర్తలకు చేరువయ్యేందుకు తద్వారా పార్టీ అభివృద్ధికి లోకేశ్ మైటీడీపీ యాప్ ను తీసుకువచ్చారు. ఈ యాప్ ఇప్పుడు 10 లక్షల మంది క్రియాశీలక కార్యకర్తలతో చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిందని అంటున్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో కార్యకర్తలు సమర్థంగా పనిచేసేలా మైటీడీపీ యాప్ దిశానిర్దేశం చేస్తుంది. ప్రతిరోజూ పార్టీ కార్యక్రమాలను ముందుగా తెలియజేయడంతోపాటు కార్యకర్తలకు ప్రత్యేక టాస్క్‌లు ఇస్తూ ప్రత్యర్థులపై పైచేయి సాధించేలా యాప్ ద్వారా పార్టీ పనిచేస్తుంది. ప్రస్తుతం ప్రతి పార్టీకి సోషల్ మీడియా యాక్టివిస్టులు ఉండగా, టీడీపీ కార్యకర్తలు మాత్రం మైటీడీపీ యాప్ ద్వారా సుశిక్షుతులైన సైనికులుగా పనిచేస్తూ మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని చెబుతున్నారు. స్థానిక ఎన్నికల్లో కూడా మైటీడీపీ యాప్ ద్వారా కార్యకర్తలకు సమాచారం చేరవేసి పార్టీ అభ్యర్థుల విజయానికి టీడీపీ జాగ్రత్తలు తీసుకుందని, దీనిఅంతటికి మంత్రి లోకేశ్ కారణమంటూ కార్యకర్తలు అభినందిస్తున్నారు.సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా కొత్త తరం ఆలోచనలకు, సాంకేతికతకు పెద్దపీట వేస్తూ నారా లోకేశ్ పార్టీ నిర్మాణాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేశారనేదానికి మైటీడీపీ యాప్ నిదర్శనమని వ్యాఖ్యానిస్తున్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే ట్యాబ్‌లు, లైవ్ డేటా ఫీడ్స్, రియల్-టైమ్ డ్యాష్‌బోర్డులతో కోట్లాది మంది సభ్యత్వ నమోదును విజయవంతంగా నిర్వహించిన ఆయన, ఇప్పుడు 'మైటీడీపీ' ద్వారా దాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లారని చెబుతున్నారు. గతంలో మారుమూల గ్రామంలో పార్టీ జెండా మోసే కార్యకర్త పడే కష్టం అధిష్ఠానానికి చేరడం కష్టంగా ఉండేది. కానీ నేడు కార్యకర్తే కేంద్రంగా రూపొందిన ఈ డిజిటల్ వ్యవస్థ ద్వారా క్షేత్రస్థాయిలో కార్యకర్త వేసే ప్రతి అడుగూ నేరుగా నాయకత్వానికి తెలుస్తోంది. ఇంటింటి ప్రచారం, సేవా కార్యక్రమాలు, పార్టీ పిలుపునిచ్చే కార్యక్రమాల వివరాలను ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేయడం ద్వారా పార్టీకి, కార్యకర్తలకు మధ్య ఒక పటిష్ఠమైన డిజిటల్ వంతెన నిర్మితమైందని చెబుతున్నారు.దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో మరెక్కడా లేని విధంగా వినూత్న ఫీచర్లతో ఈ యాప్‌ను తీర్చిదిద్దారు. పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 'మహానాడు'ను డిజిటల్ వేదికపై నిర్వహించడంతో పాటు, కార్యకర్తల సమావేశాలు, శిక్షణా తరగతుల హాజరును సైతం డిజిటలైజ్ చేసి కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా అధినేత చంద్రబాబు, నారా లోకేశ్ నియోజకవర్గాల్లో పర్యటించినప్పుడు కార్యకర్తలు వారితో దిగే ఫొటోలు, ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ ద్వారా నేరుగా వారి ఫోన్లలోని 'ఫొటో బూత్' విభాగంలోకి చేరే సదుపాయం క్యాడర్‌ను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఒక్కసారి యాప్‌లో తమ ముఖాన్ని స్కాన్ చేసుకుంటే చాలు, ఆ తర్వాత నాయకులతో ఎప్పుడు ఫొటో దిగినా ఆటోమేటిక్‌గా వారి ప్రొఫైల్‌లోకి చేరేలా రూపొందించిన ఈ సాంకేతికత పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.మొత్తంగా 'మైటీడీపీ' యాప్‌లో 10 లక్షల మంది భాగస్వాములు కావడం కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో తెలుగుదేశం క్యాడర్ చూపుతున్న చైతన్యానికి, పార్టీ పట్ల వారికి ఉన్న అంకితభావానికి నిదర్శనంగా అభివర్ణిస్తున్నారు. విపక్షంలో ఉన్నప్పుడు కష్టకాలంలోనూ పార్టీ జెండాను మోసిన కార్యకర్తలకు నేడు సాంకేతికత ద్వారా అండగా నిలుస్తూ, భవిష్యత్ రాజకీయాలకు నారా లోకేశ్ ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను అందించారు. కార్యకర్తే పార్టీకి అసలైన బలం.. ఆ కార్యకర్తకు అండగా నిలిచే డిజిటల్ బలమే 'మైటీడీపీ' అని ఈ మైలురాయి మరోసారి రుజువు చేసిందని వ్యాఖ్యానిస్తున్నారు.

ఒకే క్లిక్‌తో 10 లక్షల మందికి సందేశం.. టీడీపీని నడిపిస్తున్న డిజిటల్ వెన్నెముక



నారా లోకేశ్ అభివృద్ధి చేసిన మైటీడీపీ యాప్ ద్వారా 10 లక్షల మంది కార్యకర్తలు ఒకే డిజిటల్ వేదికపైకి వచ్చారు. అధినేత సందేశాలు, పార్టీ సూచనలు క్షణాల్లో చేరడంతో పాటు, కార్యకర్తల అభిప్రాయాలు, స్థానిక సమస్యలు నేరుగా అధిష్ఠానానికి చేరుతున్నాయి. పార్టీ బలోపేతానికి ఈ యాప్ కీలకంగా మారింది.దేశంలోని ప్రతి పార్టీకి డిజిటల్ వేదికలు, మొబైల్ యాప్‌లు ఉన్నాయి. అగ్రనాయకుల ప్రసంగాలు, పార్టీ ప్రకటనలను కింది స్థాయికి చేరవేసేలా ఈ డిజిటల్ మాధ్యమాలను ఉపయోగిస్తుంటారు. దాదాపు ప్రతిపార్టీ ఇదే విధానం అనుసరిస్తుండగా, టీడీపీ మాత్రం భిన్నమైన పంథాను అనుసరిస్తూ డిజిటల్ టెక్నాలజీలో సరికొత్త పుంతలు తొక్కుతోందని విశ్లేషిస్తున్నారు.

ప్రత్యర్థులను దీటుగా ఎదుర్కునే లక్ష్యంతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ దూరదృష్టితో అభివృద్ధి చేసిన మైటీడీపీ యాప్ ఇప్పుడు ఆ పార్టీకి బలమైన సైన్యాన్ని తయారు చేసిందని అంటున్నారు. కార్యకర్త నుంచి అధినేత వరకు ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా అనుసంధానం కల్పించే ఒక సమగ్ర డిజిటల్ వ్యవస్థగా మైటీడీపీ యాప్ ను అభివృద్ధి చేసి టీడీపీ సరికొత్త రికార్డులు నమోదు చేసిందని అభివర్ణిస్తున్నారు. ప్రభుత్వంలో రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించిన అనుభవంతో, పార్టీలోనూ అదే తరహా వేగవంతమైన స్పందన ఉండేలా లోకేశ్ మై టీడీపీ యాప్‌ను తీర్చిదిద్దినట్లు చెబుతున్నారు. దీని ద్వారా పార్టీ అధినేత సందేశాలు, నాయకత్వ సూచనలు క్షణాల్లో 10 లక్షల మంది కార్యకర్తలకు చేరడంతో పాటు, క్షేత్రస్థాయిలో కార్యకర్తల అభిప్రాయాలు, సూచనలు, స్థానిక సమస్యలు నేరుగా పార్టీ అధిష్ఠానానికి చేరుతున్నాయి. పార్టీ తీసుకునే నిర్ణయాలు, కార్యక్రమాల రూపకల్పనలో కార్యకర్తల స్పందనను ఎప్పటికప్పుడు తెలుసుకోవడమే కాకుండా, వారి విలువైన సూచనలకు ప్రాధాన్యం ఇచ్చేలా ఈ వేదికను రూపొందించారు. తద్వారా పార్టీ విధాన నిర్ణయాల్లో సామాన్య కార్యకర్త కూడా భాగస్వామి అయ్యే అవకాశం లభించింది.

కేవలం రాజకీయ కార్యక్రమాలకే పరిమితం కాకుండా, పార్టీ కోసం నిరంతరం శ్రమించే కార్యకర్తల ఆరోగ్యం, కుటుంబ సంక్షేమానికి సంబంధించిన అంశాలను పర్యవేక్షించేందుకు కూడా 'మైటీడీపీ'లో ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. కార్యకర్తల సమావేశాలు, శిక్షణా తరగతుల నిర్వహణతో పాటు, సోషల్ మీడియా వేదికగా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుతున్నారు. ఒకే పసుపు కుటుంబంగా 10 లక్షల మంది కార్యకర్తలు ఒకే డిజిటల్ వేదికపైకి రావడం వల్ల, క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగం మరింత వేగంగా, సమన్వయంతో పనిచేయడానికి వీలు కలిగింది.

రాబోయే రోజుల్లో రాజకీయ పోరాటాలు, ఎన్నికల వ్యూహాలు పూర్తిగా డేటా మరియు సాంకేతికత ఆధారంగానే నడవనున్నాయి. ఈ వాస్తవాన్ని ముందుగానే గుర్తించిన నారా లోకేశ్, 'మైటీడీపీ' ద్వారా పార్టీకి ఒక బలమైన డిజిటల్ వెన్నెముకను నిర్మించారు. కార్యకర్త కష్టానికి గుర్తింపు, ప్రతిభకు ప్రోత్సాహం, అంకితభావానికి తగిన అవకాశాలు కల్పిస్తూ రూపొందించిన ఈ సమగ్ర వ్యవస్థ, రాబోయే దశాబ్దాల పాటు తెలుగుదేశం పార్టీ సంస్థాగత బలోపేతానికి ఒక తిరుగులేని పునాదిగా నిలవనుంది.

ఇంటింటికీ వచ్చి క్షమాపణ చెబుతా: గౌతు శిరీష సంచలన వీడియో

పలాస-కాశీబుగ్గ మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని కళింగ కోమటి సామాజికవర్గానికి ఇస్తానని హామీ ఇచ్చిన టీడీపీ ఎమ్మెల్యే గౌతు శిరీష మాట నిలబెట్టుకోలేకపోయారు. కూటమి పొత్తులో భాగంగా ఆ పదవిని జనసేనకు కేటాయించడంతో ఆమె భావోద్వేగ వీడియో విడుదల చేసి క్షమాపణలు కోరారు. అవకాశం వచ్చినప్పుడు తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.రాజకీయాల్లో హామీలు నెరవేరనప్పుడు సాధారణంగా కారణాలు చెప్పి దాటవేయడం లేదా మరో కొత్త వాగ్దానంతో సర్దిచెప్పడం పరిపాటిగా కనిపిస్తుంది. కానీ, పలాస టీడీపీ ఎమ్మెల్యే గౌతు శిరీష విడుదల చేసిన ఒక భావోద్వేగ వీడియో రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు తెరలేపింది. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పదవి విషయంలో తాను ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోయానని బహిరంగంగా పశ్చాత్తాపం వ్యక్తం చేస్తూ ఆమె క్షమాపణ కోరడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఎమ్మెల్యేగా తన చేతుల్లో నిర్ణయాధికారం ఉంటుందని భావించి హామీ ఇచ్చానని, అయితే కూటమి ధర్మం అడ్డు పడటంతో తన మాట నిలబెట్టుకోలేకపోయానని ఎమ్మెల్యే శిరీష చెప్పడం అందరినీ కదిలిస్తోందని అంటున్నారు.ఇటీవల జరిగిన పలాస-కాశీబుగ్గ మున్సిపల్ ఎన్నికల ప్రచార సమయంలో వైస్ చైర్మన్ పదవిని కళింగ కోమటి (వైశ్య) సామాజికవర్గానికి ఇస్తానని ఎమ్మెల్యే గౌతు శిరీష హామీ ఇచ్చారు. అయితే ఎన్నికల ఫలితాల అనంతరం కూటమి పొత్తు ధర్మంలో భాగంగా పార్టీ అధిష్ఠానం ఆ పదవిని జనసేనకు కేటాయించింది. అధిష్ఠానం నిర్ణయాన్ని శిరసావహించక తప్పని పరిస్థితి ఏర్పడటంతో కళింగ కోమట్లకు ఇచ్చిన హామీ నెరవేరలేదు. మున్సిపాలిటీలో మొత్తం 36 వార్డుల్లో కూటమి 32 స్థానాలను కైవసం చేసుకుంది. వీటిలో టీడీపీ 28 వార్డుల్లో గెలుపొందగా, జనసేన మూడు స్థానాల్లో విజయం సాధించింది. అత్యధిక వార్డుల్లో గెలిచిన టీడీపీకి కాకుండా, తక్కువ స్థానాల్లో గెలిచిన జనసేనకు వైస్ చైర్మన్ పదవి దక్కడంపై స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తల్లో అసంతృప్తి వ్యక్తమైంది.అయినప్పటికీ అధిష్ఠానం ఆదేశాలతో వైస్ చైర్మన్ పదవిని జనసేనకు వదిలేశారు. అయితే ఎమ్మెల్యే ఇచ్చిన హామీ నెరవేరకపోవడంపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఇది గ్రహించిన ఎమ్మెల్యే శిరీష ప్రత్యేక వీడియో విడుదల చేశారు. వైస్ చైర్మన్ అభ్యర్థిని ఎమ్మెల్యేనే నిర్ణయిస్తారని భావించానని, కానీ అధిష్ఠానమే నేరుగా నిర్ణయం తీసుకుని పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించిందని ఆ వీడియోలో శిరీష వివరించారు. తన చేతుల్లో ఏమీ లేని పరిస్థితి ఏర్పడిందని, గౌతు కుటుంబ చరిత్రలో మాట తప్పిన సందర్భం లేదని చెబుతూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీకి అండగా నిలిచిన కళింగ కోమటి సామాజికవర్గానికి ముఖం చూపించ లేకపోతున్నానని శిరీష పేర్కొన్నారు. తాను ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక పోయినందుకు ఇంటింటికీ వచ్చి క్షమాపణ చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందని, అవకాశం వచ్చినప్పుడు తప్పకుండా రుణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు.సాధారణంగా ఇలాంటి పరిణామాలు సంబంధిత వర్గాల్లో అసంతృప్తిని రాజేస్తాయి. అయితే మహిళా ఎమ్మెల్యే స్వయంగా క్షమాపణ కోరడంతో కళింగ కోమటి సామాజికవర్గ నాయకులు, పెద్దలు చలించిపోయారు. ఊహించని విధంగా ఎమ్మెల్యే క్షమాపణలు కోరడంతో వారంతా షాక్ కు గురయ్యారు. ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో తిరిగి ఎమ్మెల్యేనే సముదాయించేలా మాట్లాడుతున్నారు. దీంతో ఈ వ్యవహారం రాజకీయంగా ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. పలాస నియోజకవర్గ ప్రజలతో గౌతు కుటుంబానికి దశాబ్దాల రాజకీయ అనుబంధం ఉంది. స్వాతంత్ర్య సమరయోధుడిగా, సోషలిస్టు పార్టీ నేతగా సర్దార్ గౌతు లచ్చన్న ప్రజాసేవలో, నిబద్ధతలో చెరగని ముద్ర వేశారు. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తున్న గౌతు శిరీష, రాజకీయ ఒత్తిళ్లు ఎదురైనా విలువలకు కట్టుబడి బహిరంగంగా క్షమాపణ కోరడం ద్వారా పలాస రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారని వ్యాఖ్యానిస్తున్నారు.

జనసేన 'కట్టు' తప్పుతోంది: సాగదీతే కారణమా.. ?



మున్సిపల్ ఎన్నికల్లో కాకినాడ, నిడదవోలు, పార్వతీపురం, ఆత్మకూరులో జనసేన నేతల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. కొందరు పార్టీ నిర్ణయాలను ధిక్కరించగా, మరికొందరు వైసీపీతో చేతులు కలిపారనే ఆరోపణలు వచ్చాయి. అభ్యర్థుల ఎంపికలో జాప్యం, క్షేత్రస్థాయి నివేదికల్లో లోపాలపై కూడా చర్చ జరుగుతోంది. ఈ పరిణామాలపై పార్టీ అధిష్ఠానం విచారణ చేపట్టినట్లు సమాచారం.రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపల్ ఎన్నికల వేళ.. జనసేన నాయకులు వ్యవహరించిన తీరు.. పార్టీ క్రమ శిక్షణపై తీవ్ర ప్రభావం పడేలా చేసిందని అంటున్నారు విశ్లేషకులు. కాకినాడ, నిడదవోలు వంటి జనసేన పార్టీ బలంగా ఉన్న స్థానాల్లో కూడా.. పెద్ద ఎత్తున వివాదాలు చోటు చేసుకోవడం.. పార్వతీపురం మన్యంలో జనసేన నాయకులు వైసీపీతో చేతులు కలపడం.. ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి జనసేన నాయకులను తనవైపు తిప్పు కొన్నారన్న ఆరోపణలు వినిపించడం వంటివి పార్టీలో చర్చకు దారితీశాయి.

మరీ ముఖ్యంగా నిడదవోలులో మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌లకు ఎదురైన అనుభవాలు పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు కూడా ఇరకాటంగా మారాయి. ముందుగానే ఎంపిక చేసిన అభ్యర్థులను చైర్మన్, వైస్‌చై ర్మన్ పీఠాలపై కూర్చోబెట్టే క్రతువు వివాదంగా మారడంతోపాటు.. ఆయా కీలక నాయకులకు సెగ పెంచేలా చేసింది. పార్టీ అధిష్ఠానమే చెప్పినప్పటికీ.. నేను వినేది లేదంటూ.. నిడదవోలు జనసేన నాయకుడు ప్రకటన చేయడం మరో కొసమెరుపు. ఇక, మంత్రి ఆనంతో చెట్ట పట్టాలేసుకుని తిరిగి.. పార్టీ విప్‌ను కూడా ధిక్కరించారు.వాస్తవానికి క్షేత్ర స్థాయిలో అన్ని విషయాలను పరిశీలించిన తర్వాతే.. చైర్మన్, వైస్ చైర్మన్ పోస్టులను ఖరారు చేశామని.. వారికి మాత్రమే బీఫాం ఇచ్చామని పార్టీ అధినేత చెబుతున్నారు. కానీ, దీనిని కొందరు తప్పు బట్టారు. క్షేత్ర స్థాయిలో ఉన్న పరిస్థితికి భిన్నంగా వ్యవహరించారని.. పైగా అభ్యర్థుల ఎంపిక వ్యవహారాన్ని కూడా చాలా కాలం సాగదీశారనే వాదన వినిపించింది. ఇది అంతిమంగా ఆశావహులను రెచ్చిపోయేలా చేసిందన్న చర్చ సాగుతోంది. పైగా.. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన నివేదికల్లోనూ తప్పులు ఉన్నాయమని సాక్షాత్తూ జనసేన మంత్రి ఒకరు వ్యాఖ్యానించడం గమనార్హం.

ఈ పరిణామాలకు తోడు.. ఏకంగా వైసీపీతోనే చేతులు కలిపి.. పార్వతీపురంలో పదవి చేపట్టేందుకు ప్రయత్నించ డం మరింత దుమారం రేపింది. ఆయా అంశాల పై ప్రస్తుతం విచారణ సాగుతోందని చెబుతున్నా.. దీనికి సరైన పరిష్కారం చూపించాల్సిన అవసరం ఉంటుందని అంటున్నారు. లేకపోతే.. ముమ్ముందు.. జనసేన పార్టీ నేతలు.. ఎలా వ్యవహరించినా ఎలా చేసినా .. ఏంకాదన్న సంకేతాలు ఇచ్చేసినట్టు అవుతుందన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఏదేమైనా.. పార్టీలో కట్టు తప్పుతున్న పరిస్థితిని సరిచేయాలని సీనియర్లు, మంత్రులు కూడా కోరుతున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ



తిరుమలలో భక్తుల రద్దీ స్వల్పంగా పెరిగింది. గత కొన్ని రోజులుగా పోల్చి చూసుకుంటే కొంత భక్తుల రద్దీ నేడు పెరిగింది. అధిక సంఖ్యలో కంపార్ట్ మెంట్లలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం వేచి ఉన్నారు. స్వామి వారి దర్శనానికి కూడా ఎక్కువ సమయం పడుతుంది. నిన్నటి వరకూ నాలుగు గంటల్లో సర్వదర్శనం పూర్తయ్యేది నేడు పన్నెండు గంటలు దాటుతుంది. దీంతో ఇక తిరుమలకు భక్తుల రద్దీ ఎక్కువ కానుంది. మరొకవైపు వసతి గృహాలు దొరకడానికి కొంత సమయం పడుతుంది. సామాన్య భక్తులు ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు.

శుభకార్యాల సీజన్ కావడంతో...

ప్రస్తుతం పెళ్లిళ్లు, శుభకార్యాలు నడుస్తుండటంతో వాటిని తమ స్వస్థలాల్లో పూర్తి చేసుకుని ఏడుకొండల వాడిని దర్శించుకునేందుకు ఎక్కువ మంది భక్తులు తిరుమలకు తరలి వస్తున్నారు. ముఖ్యంగా కొత్త జంటల కోసం తిరుమల అధికారులు దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అయితే దీనికి ముందుగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. శుభలేఖతో పాటు ఆధార్ కార్డు లను సమర్పిస్తే కొత్త జంటను ఏడు కొండలవాడి దర్శనాన్ని సులవుగా దర్శించుకునే వీలుందని అధికారులు చెబుతున్నారు. దీనికి తోడు తుపాన్ల బెడద కూడా తగ్గుతుండటంతో భక్తుల రద్దీ క్రమంగా పెరుగుతుందనితిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు.

23 కంపార్ట్ మెంట్లలో...

ఈరోజు తిరమలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని 23 కంపార్ట్ మెంట్లలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం వేచి ఉన్నారు. సర్వ దర్శనం క్యూ లైన్ లోకి ఉదయం టోకెన్లు లేకుండా ప్రవేశించిన భక్తులకు శ్రీవారి దర్శనం పన్నెండు గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. శీఘ్రదర్శనం టోకెన్లున్న భక్తులకు రెండు నుంచి మూడు గంటల సమయం పడుతుంది. నిన్న తిరుమల శ్రీవారిని 59,413 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 20,015 మంది భక్తులు తమ తలనీలాలను సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నిన్న తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 4.50 కోట్లు వచ్చింది. నిన్న 3.18 లక్షల శ్రీవారి ప్రసాదం లడ్డూలు విక్రయించారు. నిన్న అన్న ప్రసాదాన్ని 1.68 లక్షల మంది స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.

బంగారం మార్కెట్ ఈ నెలలోనే టర్న్ తీసుకుంటుందా? ఎటువైపంటే?



భారీ పతనం తర్వాత బంగారం, వెండి ధరలు స్వల్పంగా పుంజుకుంటున్నా యి. గత రెండు రోజుల నుంచి ధరలు పెరుగుతున్నాయి. ఇక ధరల పెరుగుదల ఆగదన్న సంకేతాలయితే బులియన్ మార్కెట్ నుంచి బలంగా వినిపిస్తున్నాయి. నిన్న మొన్నటి వరకూ భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు ఇప్పుడు మరింత పెరగనున్నాయన్న అంచనాలు వినిపిస్తున్నాయి. అందుకే అవసరమైన వారు, కొనుగోలు చేయాలనుకునే వారు ఇప్పుడే కొనుగోలు చేయడం మంచిదన్న సూచనలు వెలువడుతున్నాయి. అయితే స్వల్పకాలంలో ఒడుదొడుకులు కొనసాగే అవకాశం ఉంది. దీర్ఘకాలంలో కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు, పారిశ్రామిక డిమాండ్ కారణంగా ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రధానంగా పెళ్లిళ్లు, శుభకార్యాలకు అవసరమైన వారు ఇప్పుడే కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు.

ధరలు పెరగవచ్చా?

ఈఏడాది జనవరిలో రికార్డు స్థాయికి చేరిన తర్వాత, ఇటీవల బంగారం, వెండి ధరలు గణనీయంగా తగ్గాయి. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు కొంతమేర కోలుకుంటున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల నిర్ణయాల నేపథ్యంలో స్వల్పకాలంలో ధరలు ఇంకా హెచ్చుతగ్గులకు లోనయ్యే అవకాశం ఉందని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు, దీర్ఘకాలికంగా బుల్లిష్ ధోరణి తిరిగి రావచ్చని కొన్ని ఆర్థిక సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల అంచనాలు, డాలర్ బలపడటం లేదా బలహీనపడటం ధరలపై నేరుగా ప్రభావం చూపుతున్నాయి. డాలర్ విలువ పెరిగితే బంగారం, వెండి ధరలపై ఒత్తిడి పడుతుంది. దేశీయ మార్కెట్‌లో రూపాయి విలువ మారడం వల్ల దిగుమతి చేసుకునే బంగారం, వెండి ధరల్లో మార్పులు వస్తున్నాయి. గరిష్ఠ స్థాయిల వద్ద లాభాల స్వీకరణ మార్కెట్లలో నగదు కోసం పెరుగుతున్న డిమాండ్ వల్ల అమ్మకాల ఒత్తిడి పెరిగింది.

కొనుగోళ్లు పెరగడంతో...

కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు, చైనా వంటి దేశాల నుంచి డిమాండ్, పశ్చిమాసియా పరిణామాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి. వెండి విషయంలో సౌరశక్తి, సెమీకండక్టర్లు, ఏఐ మౌలిక సదుపాయాల వంటి పారిశ్రామిక అవసరాలు కీలకంగా ఉన్నాయి. మరొకవైపు ఇటీవల కాలంలో బంగారం, వెండి కొనుగోళ్లు కూడా ఎక్కువయ్యాయి. దీంతో డిమాండ్ పెరిగింది. పెరగడం ప్రారంభించడంతో బంగారం, వెండిపై పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. ఈరోజు దేశంలో బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. వెండి ధరలు పెరిగాయి. ఉదయం ఆరు గంటలకు హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో నమోదయిన బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి. 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1,17,160 రూపాయలకు చేరింది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1,27,810 రూపాయలుగా నమోదయింది. కిలో వెండి ధర రూ.1,74,900 వద్ద ట్రేడ్ అయింది. ధరలు మరింత పెరిగే అవకాశముంది. మధ్యాహ్నానికి ధరల్లో మార్పులుండవచ్చు.

దక్షిణ కొరియా గగనతల రక్షణ గుర్తింపు ప్రాంతంలోకి రష్యా విమానాలు



రష్యా సైనిక విమానాలు తమ గగనతల రక్షణ గుర్తింపు ప్రాంతంలోకి ప్రవేశించడంతో దక్షిణ కొరియా మంగళవారం యుద్ధ విమానాలను రంగంలోకి దించింది. కొరియా ద్వీపకల్పం, జపాన్ మధ్య సముద్ర జలాల్లో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు దక్షిణ కొరియా సైన్యం వెల్లడించింది. అయితే రష్యా విమానాలు తమ దేశ ప్రాదేశిక గగనతలంలోకి ప్రవేశించలేదని, గగనతల రక్షణ గుర్తింపు ప్రాంతంలోకి మాత్రమే వచ్చాయని స్పష్టం చేసింది. ఈ విషయంలో అంతకుముందు ప్రభుత్వ విభాగాలు చేసిన ప్రకటనల్లోనూ సవరణలు చేసింది. ఉలెంగ్ ద్వీపం ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలంటూ అధికారులు తొలుత హెచ్చరికలు జారీ చేశారు. అయితే కొద్ది నిమిషాల్లోనే ఆ హెచ్చరికలను వెనక్కి తీసుకున్నారు.

విమానాలు ద్వీపానికి సమీపంగా రావడంతో అప్రమత్తం...

ప్రజలకు అత్యవసర హెచ్చరికలు జారీ చేసే అంతర్గత వ్యవహారాలు, భద్రత మంత్రిత్వ శాఖ తొలుత రష్యా విమానాలు దక్షిణ కొరియా గగనతలంలోకి ప్రవేశించినట్లు ప్రకటించిం ది. ఉలెంగ్ ద్వీపం ప్రజలు భూగర్భ కేంద్రాలు లేదా భవనాల్లో ఆశ్రయం పొందాలని ఉదయం 7.52 గంటలకు సూచించింది. అయితే మూడు నిమిషాలకే విమానాలు ప్రమాదకర ప్రాంతం నుంచి వెళ్లిపోయాయని చెబుతూ ఆదేశాలను ఉపసంహరిం చుకుంది. రష్యా విమానాలు ఉలెంగ్ ద్వీప గగనతలానికి సమీపంగా వచ్చాయని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ అధికార ప్రతినిధి జాంగ్ దో యంగ్ తెలిపారు. దీంతో ప్రజలకు జారీ చేసిన హెచ్చరికలపై ప్రభుత్వంతో సమన్వయం చేసుకున్నట్లు చెప్పారు. అయితే గగనతల ఉల్లంఘనపై భద్రత మంత్రిత్వ శాఖ తప్పుడు సమాచారం ఇచ్చిందా? అన్న ప్రశ్నకు ఆయన స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. ఈ వ్యవహారంపై మరింత పరిశీలన అవసరమన్నారు. ఉత్తర జియోంగ్‌సాంగ్ ప్రావిన్స్ ప్రభుత్వం శిక్షణకు సంబంధించిన సందేశాన్ని పొరపాటున హెచ్చరికగా పంపి ఉండొచ్చని చెప్పారు. రష్యా విమానాలు వెనక్కి వెళ్లే ముందు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు దక్షిణ కొరియా యుద్ధ విమానాలను సిద్ధం చేసింది. ఈ ఏడాది రష్యా విమానాలు పలుమార్లు తమ గగనతల రక్షణ గుర్తింపు ప్రాంతంలోకి వచ్చాయని జాంగ్ వెల్లడించారు. తాజా ఘటనపై రష్యా సైనిక అధికార ప్రతినిధి ద్వారా మాస్కోకు నిరసన తెలియజేయనున్నట్లు చెప్పారు. అయితే ఎన్ని విమానాలు వచ్చాయి? వాటి రకాలు ఏమిటి? అనే వివరాలను సైన్యం వెల్లడించలేదు.

గతంలోనూ ఇదే తరహా ఘటనలు...

ఒక దేశ ప్రాదేశిక గగనతలానికి వెలుపల కూడా గగనతల రక్షణ గుర్తింపు ప్రాంతం ఉంటుంది. తమ భూభాగం వైపు వచ్చే విదేశీ విమానాలను గుర్తించి, వాటి కదలికలను గమనించి, అవసరమైతే అడ్డుకునేందుకు సైన్యానికి ఈ ప్రాంతం అదనపు సమయాన్ని ఇస్తుంది. సుమారు 9 వేల మంది జనాభా ఉన్న ఉలెంగ్ ద్వీపంలో తాజా ఘటనతో ఎలాంటి పెద్ద అంతరాయం కలగలేదు. 2022లో ఉత్తర కొరియా 20కి పైగా క్షిపణులను సముద్రంలోకి ప్రయోగించడంతో ఈ ద్వీపంలో తీవ్ర ఆందోళన నెలకొంది. వాటిలో ఒక క్షిపణి ద్వీపం వైపు దూసుకురావడంతో సైరన్లు మోగించారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. 2019లోనూ రష్యా, చైనా బాంబర్లతో కలిసి ప్రయాణిస్తున్న రష్యా ఏ-50 ముందస్తు హెచ్చరిక విమానం డోక్టో ద్వీపం సమీపంలో దక్షిణ కొరియా ప్రాదేశిక గగనతలంలోకి ప్రవేశించింది. దీంతో దక్షిణ కొరియా యుద్ధ విమానాలు హెచ్చరిక కాల్పులు జరిపాయి. అయితే తమ విమానం దక్షిణ కొరియా గగనతలాన్ని ఉల్లంఘించ లేదని అప్పట్లో మాస్కో ఖండించింది. తాజా ఘటనకు వారం రోజుల ముందు కూడా రష్యా సైనిక విమానాలు తమ గగనతల రక్షణ గుర్తింపు ప్రాంతంలోకి తాత్కాలికంగా ప్రవేశించడంతో దక్షిణ కొరియా యుద్ధ విమానాలను పంపింది. అదే రోజు జపాన్ సైతం తమనైరుతి తీరానికి సమీపంలోకి రెండు రష్యా విమానాలు ప్రవేశించాయని ఆరోపిస్తూ మాస్కోకు నిరసన తెలిపింది.

రోజూ మనం తింటున్న ఉప్పే ప్రాణాల మీదకు తెస్తుందా ? ఈ అలవాట్లు మార్చుకోండి!



'అన్ని వేసి చూడు.. నన్ను వేసి చూడు' అంటుందట ఉప్పు. వంట ఏదైనా ఉప్పు కొంచెం ఎక్కువైనా తక్కువైనా ఆ వంటకి పడే మార్కులు తగ్గిపోతాయి. అయితే.. కింగ్ ఆఫ్ టేస్ట్ అయినా మన బాడీలో ఉప్పు పర్సంటేజ్ ఎక్కువైతే మాత్రం విషం కన్నా ప్రమాదమే.

ఉప్పు చాలా అవసరం

రుచికి మాత్రమే కాదు, ఉప్పులో ఉండే సోడియం మన శరీరానికి చాలా అవసరం కూడా. సోడియం మన బాడీకి అత్యవసరమైన న్యూట్రియెంట్, మన బాడీ దాన్ని స్వయంగా తయారు చేసుకోలేదు కాబట్టి ఫుడ్ ద్వారా తీసుకోక తప్పదు. పొటాషియం,కాల్షియం,మెగ్నీషియంలాగా సోడియం కూడా ఒక ఎలక్ట్రోలైట్. మెదడు ఇచ్చే సిగ్నల్స్ ని సరిగ్గా అందేలా చూడటానికి, నర్వ్ సిస్టమ్ యాక్టివ్ ఉండటానికి సోడియం చాలా అవసరం. అందుకే డీహైడ్రేషన్ అయినప్పుడు బాడీలో సోడియం పర్సంటేజ్ తగ్గిపోతే, మెమరీ, సెన్స్ తగ్గిపోతాయి. రుచి, వాసన, స్పర్శ వీటిమీద కంట్రోల్ ఉండదు. ఇంతేకాదు మజిల్స్ ఫ్లెక్సిబుల్ గా ఉండటానికి కూడా సోడియం అవసరమే.

ఐదు గ్రాములలోపే

ఔనూ లెక్కల ప్రకారం ఒక మనిషి తీసుకోవాల్సిన ఉప్పు రోజుకి ఐదు గ్రాములకు దాటకూడదు. అయితే మనం కూరల్లో ఎక్కువ ఉప్పు వాడటం లేదనుకుంటాం. కానీ, ఐదు గ్రాములకన్నా ఎక్కువ ఉప్పు మన బాడీలోకి చేరిపోతూనే ఉంది. మారిపోతున్నలైఫ్ స్టైల్ లో కొత్తకొత్త ఫుడ్ హ్యాబిట్స్ వచ్చాయి. పచ్చళ్లు, చిప్స్,వేపుళ్లు, ఇన్స్టాంట్ నూడిల్స్, రెడీ టు ఈట్ ప్యాకెట్లు, కెచప్ ఇలా రకరకాల కాంటినెంటల్ డిషెస్, జంక్ ఫుడ్స్ మన మెనూలో చేరిపోతున్నాయి. అత్యంత ప్రమాదకరమైన అజినో మోటో లాంటివి కూడా ప్రమాదకర స్థాయిలో వాడేస్తున్నారు.

ఎందులో... ఎంతెంత?

వారంలో కనీసం రెండు నుంచి మూడుసార్లు ఏదో ఒక చిరుతిండి అనో, చాట్ అనో తీసుకుంటున్న ఇన్స్టాంట్, స్ట్రీట్, రెస్టారెంట్ ఫుడ్స్ వల్ల ఎంతెంత సోడియం వచ్చి చేరుతుందో చూసుకుంటే...

పావ్ బాజీ- 3.54 గ్రాములు

ఇన్ స్టెంట్ నూడుల్స్- ప్రతి 80గ్రా నూడుల్స్ లో 0.95 గ్రాములు

దోశ, ఇడ్లీలలో వాడే చట్నీ, సాంబార్ కలిపి - 4.51 గ్రాములు

ఆలూ చిప్స్ (100 గ్రాముల్లో) - 0.8 గ్రాములు

అయితే మనం మామూలుగా తీసుకునే ఫుడ్లో ఈ పర్సంటేజ్ చాలా తక్కువ.

100గ్రా. పాలు, పెరుగు 50మిల్లీగ్రాములు

100గ్రా.గుడ్లు 80మిల్లీగ్రాములు

100గ్రా.బ్రెడ్ 250మిల్లీగ్రాములు

100గ్రా. సోయా సాస్ 1500మిల్లీగ్రాములు అంటే రెగ్యులర్ గా జంక్ ఫుడ్, చట్నీలూ తింటే ప్రతీరోజూ మనం కావాల్సిన దానికన్నా ఎక్కువ ఉప్పు తింటున్నట్టే. అయితే జంక్ ఫుడ్ మార్కెట్ మన దేశంలో విపరీతంగా పెరిగిపోతూనే ఉంది. ఏటా వేల కోట్లలో జంక్ ఫుడ్ మార్కెట్ పెరిగిపోతోంది. ఉప్పుని వంటల్లో వేసుకోవటం తగ్గించటం వల్ల మాత్రమే ప్రమాదం తగ్గుతుంది అనుకుంటే పొరపాటే.

ఎలా తగ్గించుకోవాలి?

వీలైనంతగా జంక్ ఫుడ్ మానెయ్యాలి. బయట తినటం తగ్గిస్తే సరిపోదు. ఇంట్లో తయారు చేసుకునే చట్నీలు, పావ్ బాజీ, పానీ పూరీ లాంటి వంటల్లో ఉప్పుని బాగా తగ్గించాలి. ప్రాసెస్డ్ ఫుడ్, ఇన్స్టాంట్

ఫుడ్స్ మరీ అవసరమైతే తప్ప తినకుండా ఉండటమే మంచిది. రాక్ సాల్ట్, హిమాలయన్ ఉప్పు వాడటం మంచిది. తక్కువ సోడియం ఉండే లైట్ సాల్ట్స్ వాడాలి.

రుచిలో ఉప్పు చాక్లెట్స్, క్యాండీలు, ఇంట్లో చేసుకునే మ్యాగీ, కూల్ డ్రింక్సలో కూడా ఉప్పు లేదనుకోవద్దు వాటిలో సోడియం ఉంటుంది. అయోడినైజ్డ్ ఉప్పు వంటకాలు ఉడికేటప్పుడే వెయ్యకూడదు. అయోడిన్ ఆవిరై పోయి కేవలం ఉప్పు మాత్రమే మిగులుతుంది.

జ్యోతిష్యం: ఈ పొరపాట్లు చేస్తున్నారా.. గ్రహ పాట్లు తప్పవు..కష్టాలు కొని తెచ్చుకున్నట్టే..!

ఈ రోజుల్లో చాలామంది బిజీగా ఉంటారు. వేరే వాళ్లు చూస్తే ఎంత సంపాదన ఉందో చాలామందికి క్షణం తీరిక ఉండదు.. దమ్మెడి ఆదాయం ఉండదు. అలా ఇబ్బంది పడేవారు పండితుల దగ్గరకు వెళ్తే జాతక రీత్యా ఎలాంటి దోషం లేదని చెబుతున్నారు. కాని కష్టాలు మాత్రం వెంటాడుతూనే ఉంటాయి. ఇలా ఇబ్బంది పడే వారు తెలిసి తెలియక చేసే చిన్న చిన్న పొరబాట్లు చాలా సమస్యలకు కారణం అవుతుంది.. ఎలాంటి పొరపాట్లు చేస్తే జీవితం అస్తమయి.. గ్రహ పాట్లు కలుగుతాయో తెలుసుకుందాం. . హిందూ సంప్రదాయాలప్రకారం ప్రతి ఇంటికి ఒక ఆచారం ఉంటుంది. ఆ ఆచారాలను తప్పకుండా పాటించాలి. ఇవన్నీ మన పెద్దవాళ్ళు ఆచరించిన నియమాలు తెలియ చేయాలి. వాటిని ఆచరిస్తారా లేదా అనేది మీ వ్యక్తిగత విషయం.. కాని ఆచరించకపోతే మాత్రం ఇబ్బందులు వస్తూనే ఉంటాయని పండితులు చెబుతున్నారు.

ప్రతివ్యక్తి తెలుసుకొని ఆచరించాల్సిన విషయాలు

1.పొద్దు ఎక్కేవరకు ఇంట్లో నిద్రపోకూడదు,. సూర్యుడు ఉదయించిన తరువాత వాకిలి చిమ్ముకో కూడదు ,సూర్యుని మోహాన నీళ్లు చల్లినట్టు అవుతుంది. సూర్యభగవానుడు ఆగ్రహానికి గురయ్యే అవకాశం ఉంది.

2. నిద్ర లేవగానే దుప్పటి విదిలించి మడవాలి .. బెడ్? షీట్ ను శుభ్రంగా సర్దాలి. లేకుంటే దరిద్రదేవత ఆసనంగా అక్కడ కూర్చుంటుంది.

3. అన్నం తిన్న తరువాత ఎంగిలి కంచం ముందు చేతిని ఎండబెట్టి కూర్చో కూడదు..తిన్న స్థలం నుండి కాస్త జరిగి చేయి కడుక్కోని కూర్చోవాలి. తిన్న ప్లేట్లో ఎట్టి పరిస్థితిలో చేయి కడుక్కోకూడదు. అన్నం తిన్న తరువాత కచ్చితంగా కాళ్లు కడుక్కోవాలి. చేయి కడుక్కోకుండా అక్కడే కూర్చుంటే ఆరోగ్య పరంగా అనేక ఇబ్బందులు వస్తాయి.

4.మాసిన బట్టలు ఉతికాక స్నానం చేయాలి. బట్టలు ఉతికేటప్పుడు నీళ్లలో జాడిస్తారు. అలా జాడించిన నీళ్లను ఎట్టి పరిస్థితిలో కాళ్లపై పోసుకోకూడదు. వాటిని బాత్రూంలో పారబోసి మరల వేరే నీళ్లు పోయాలి. కాళ్లపై పోసుకున్నా.. అలానే ఆ నీళ్లను పారబోసి వేరే నీరు పోయకపోయినా .. ఆఇంట్లో జేష్ఠ దేవి ప్రవేశించి తిష్ఠ వేసుకొని కూర్చొంటుంది. ఇక అంతే ఆ ఇంట్లో కష్టాలు.. గొడవలు ప్రారంభమవుతాయి. ప్రవేశం దొరుకుతుంది.

5. ఇళ్లు ఊడ్చిన చీపురు నిల్చో బెట్టకూడదు.

6. వంట గదిలో వాడిన మసి బట్టలను పొద్దు పోయాక ఉతకకూడదు..

7.సంధ్య కాలంలో సంసారం నిషేధం.. నిద్రపోకూడదు.. ఆహారం తిన కూడదు.. గొడవలు పడకూడదు.. ఆ సమయం ప్రదోషం కాలం ,ధ్యానం పూజ చేస్తే మంచి ఫలితాలు కలుగుతాయని పురాణాల ద్వారా తెలుస్తుంది.

8.పూజ గదిలో ఒకే రూపానికి చెందిన రెండు విగ్రహాలు ఉండకూడదు . లోహం అయితే ఎత్తు తక్కువగా ఉండాలి, పెద్దగా ఉంటే బట్టలు కట్టి.. రోజూ దేవతార్చన చేసి మహానివేదన చేయాలి.

9. దేవాలయాలు.. పుణ్యక్షేత్రాలకు వెళ్లినప్పుడు ప్రతి దేవాలయాల నుండి విగ్రహాలు తెచ్చుకుని ఇంటినిండా పెట్టకూడదు.

10. పూజ చేసే విగ్రహాల ముందు ఉదయం.. సాయంత్రం కచ్చితంగా మంచినీరు ఉంచాలి. పొద్దున్నే లేచి చూసేవరకు అందులో ఎంతో కొంత తగ్గుతుంది. మిగిలిన నీటిని స్నానం చేసి పూజ చేసేటప్పుడు తీసేసి మన తలపై చల్లుకోవాలి. అనారోగ్యంగా ఉన్నవారికి తీర్థం మాదిరిగా ఇవ్వాలి. మిగిలిన నీటిని తొక్కని ప్రదేశంలో పోయాలి. వేప చెట్టు మొదల్లో పోస్తే మరీ మంచిది.

11. ఒక్క కుంది దీపం పెట్టె వాళ్ళు 3 ఒత్తులు వేయాలి, రెండు అంత కన్నా ఎక్కువ పెట్టేవారు రెండు ఒత్తులు వేస్తే సరిపోతుంది..

12. రోజూ వారి దీపారాధన కు మీరు వాడే నూనె మీ శక్తి కొద్దీ ఏదైనా పర్వాలేదు కానీ వ్రతము,నోము, దీక్ష,పరిహారాలు,సమయంలో, దీపారాధనకు నువ్వుల నూనె, ఆవు నెయ్యి వాడాలి. ఆర్థిక స్తోమత లేకపోతే ఆముదం ,, కొబ్బరి నూనెతో చేయండి. కాని ఎట్టి పరిస్థితిలో కల్తీనూనె వాడకూడదు.

13. పూజ చేసేటప్పుడు ఆసనంపైనే కూర్చోవాలి. కింద అస్సలు కూర్చోకూడదు. పూజ అయిన వెంటనే ఆ ఆసనం తీసేయాలి. అలానే 5 నిమిషాలు కూడా ఉంచకూడదు.

14. సాయంత్రం ఆరు దాటాక సూది, ఉప్పు,నూనె,కోడి గుడ్లు ఇంటికి తెచ్చుకోకండి. అవి తెచ్చుకుంటే శని భగవానుడిపి మీ వెంట కొని తెచుకున్నట్టే..

15. ఏ రోజైనా పొద్దు పోయాక (సూర్యాస్తమయం తరువాత) పెరుగు, ఊరగాయాలు, మిరపొడి ఎవ్వరికీ ఇవ్వకండి . కాని శుక్రవారం, మంగళవారం రోజుల్లో ఏ సమయంలో కూడా ఇవ్వకండి. ఇవి లక్ష్మీదేవి స్థానాలని పండితులు చెబుతున్నారు.

16.శనివారం రోజు చెప్పులు, గొడుగు, గుడ్లు, నూనె, మాంసము ఇంటికి తెచ్చుకోకూడదు. మీకు తినే అలవాటు ఉంటే గుడ్లు ముందు రోజు తెచ్చుకోండి..

17. జాతకంలో కుజ దోషం ఉన్న వారు... వ్యాపారం లో గొడవలు.. ఇబ్బందులు ఉన్న వారు .. ఎట్టిపరిస్థితిలో మంగళవారం రోజు గుడ్లు తినకండి. దాని ప్రభావం ఇంకా ఎక్కువ అవుతుంది.

18. శనివారం రోజు ఎట్టి పరిస్థితిలో నలుపు వస్త్రాలు ఇంటికి తీసుకొని రావద్దు. సిమెంట్?, నూనె, ఉప్పు ఎట్టి పరిస్థితిలో శనివారం కొనకూడదు. ఎవరైనా శనివారం రోజు బహుమతులు గా ఇనుము వస్తువులు, నల్లటి, నీలి,వస్త్రాలు, గొడుగు, చెప్పులు ఇస్తే తీసుకోకండి.

19. ఇంట్లో దుమ్ము ధూళి లేకుండా శుభ్రంగా ఉండాలి. పూజ గది ఎప్పుడూ శుభ్రంగా ఉండాలి..పూజ ప్రదేశంలో వెంట్రుకలు పడితే దేవతలకు ఆహారం అందదు. అందుకే ఎట్టి పరిస్థితిలో తలలో చేయి పెట్టకూడదు.

20. వంట చేసే వారు మాట్లాడుతూ అరుస్తూ చేయ కూడదు, వండే టప్పుడు పోరాబాటుగా కూడా మాట్లాడే టప్పుడు పడే ఉమ్ము అందులో పడితే అది మహా దోషం. పొరబాటుగా అది అతిథులకు పెడితే చాలా పాపం చుట్టుకుంటుంది.

21. ఇంట్లో తమలపాకు చెట్టు ఉండకూడదు. తోట ఉంటే తోటలోనే ఉంచండి తమల పాకు గౌరమ్మతో సమానం ఎట్టి పరిస్థితిలో మైలు గాలి తగల కూడదు..

22. ఇంటి ముందు భాగంలో అరటి చెట్టు ఉంచకూడదు.

23.తులసి చెట్టు ఆకులు గోటితో గిల్ల కూడదు... ఎట్టి పరిస్థితిలో ఆడవారు అసలు కోయకూడదు. పొద్దు పోయాక(సూర్యాస్తమంతరువాత), ఆదివారం, గురువారం, ఏకాదశి , అమావాస్య, పౌర్ణమి తిథులలో తులసి మొక్కకు ఎట్టి పరిస్థితిలో నీరు పోయాకుడదు. ఒక చిన్న రాయిని తులసి కోటలో ఉంచి కృష్ణుడు గా భావించి పూజించండి.

24. దేవాలయం లో పూజించే విధంగా గాని గుడిలో గాని ఫ్లూట్ ఉన్న కృష్ణుడు ఉండాలి. గృహంలో ఆవుతో ఉన్న కృష్ణుడు విగ్రహం చాలా మంచిది.

25.ఇంటికి వచ్చిన సుమంగలికి కుంకుమ బొట్టు పెట్టి పంపాలి.

26. ఏ సమయంలో కూడా గాజులు, తాళి (మంగళసూత్రం) తీసి పక్కన పెట్టకూడదు, తాళిబొట్టులో దేవతా విగ్రహాలు.. డాల్లర్స్ ..పిన్నీసులు ఉండకూడదు. దేవుడికి వాడిన పసుపు మంగళసూత్రంకి పెట్టాలి..

27.ఎట్టిపరిస్థితిలో అపశకునాలు మాటలాడకూడదు తథాస్తు దేవతలు మన భుజాల పైనే ఉంటారు. అందుకే పెద్దలు ఆశీర్వదిచేటప్పుడు చేతులను తలపై పెడతారు.

28.వారానికి ఒక్కసారి అయినా ఇల్లు తుడిచే నీటిలో ఉప్పు వేయాలి. డబ్బు నగలు పెట్టె బీరువాకు అద్దం ఉండకూడదు అందులో ముఖం చూసుకోవడం... తల దువ్వడం లాంటివి చేస్తే డబ్బు అసలు నిలవదు.

29. దీపం పెట్టిన కుంది కింద పళ్ళెంలో నీరు పోసి పసుపు కొద్దిగా వేసి దీపం పెడితే కరువు లేకుండా ఉంటుంది.

30. విడిచిన బట్టలు కాలితో తొక్క కూడదు... స్నానం చేసి తుడుచుకున్న టవల్ ఇంటి తలుపు పైన వేయకూడదు.స్నానం చేసి విడిచిన బట్ట మళ్ళీ కట్టకూడదు.

31.ప్రతి రోజు ఇంట్లో దీపారాధన అలవాటు చేసుకోవాలి వారానికి ఒక్క సారిఅయినా గడపకు పసుపుకుంకుమ పెట్టాలి.

32. ఉదయం లేవగానే పాచి మొహంతో అద్దం చూడకూడదు.. తల దువ్వ కూడదు,

33. భోజనం చేస్తున్న సమయంలో ఎవరిని తిట్టకూడదు..

34.మంగళవారం, శుక్రవారం క్షుర (కటింగ్?) సంస్కారం చేయకూడదు.. గోర్లు తీయకూడదు, పేనులు కుక్కడం.. దువ్వడం చేయకూడదు.

35. రెండు చేతులతో తల గోక కూడదు .గోర్లు కొరుకుతూ ఉండకూడదు, కాలుపై కాలు వేసి ఆడిస్తూ ఉండటం మంచిది కాదని పండితులు చెబుతున్నారు

36. తినే టప్పుడు తుమ్మితే చేయా కడుక్కొని మళ్ళీ తినాలి..

37. ఎవరికి వెండి వస్తువులు బహుమతులు గా ఇవ్వకూడదు.

38.ఇంటి గుమ్మం ముందు చెప్పులు వదల కూడదు ..కొంచెం దూరంగా వదలాలి,

39. ఇంట్లో మైలు ఉన్న స్త్రీలు వారు తాగే నీరు తిని మిగిలినవి.. ఎవరికి పెట్టకూడదు.. ముఖ్యంగా భర్తకు ఎంగిలి చేసినవి ఆ సమయంలో పెట్టకూడదు. మైలు నియమం పాటించాలి.

టాటూలు వేయించుకోవడం సురక్షితమేనా?...

నిపుణులు ఏం చెబుతున్నారంటే...!



పది మందిలో ప్రత్యేకంగా కనిపించాలనే మనస్తత్వం ఉన్న వాళ్లు టాటూలు వేయించుకుంటారు. అయితే, టాటూలు వేయించుకోవడం సురక్షితమేనా అనే అంశం చాన్నాళ్లుగా చర్చనీయాంశంగా ఉంది. టాటూలు వేసేందుకు ఉపయోగించే సూదులు అపరిశుభ్రంగా ఉండడం, ఒకరికి వాడిన సూదులు మరొకరికి వాడడం వంటి కారణాలతో హెచ్ఐవీ, హెపటైటిస్ వంటి వైరస్ లు వ్యాపించే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో, నిపుణులు ఏం చెబుతున్నారో ఓసారి చూద్దాం.

టాటూ వేయించుకునే ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు

శరీరంపై టాటూ వేయించుకోవాలనుకునే ప్రదేశంలో వారం ముందు నుంచి మాయిశ్చరైజర్ రాయడం ప్రారంభించాలి.

చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి తగినంత నీరు త్రాగాలి.

టాటూ వేయించుకునే నాలుగు రోజుల ముందు వరకు ఆ ప్రాంతంలో వాక్సింగ్ లేదా ఎపిలేషన్ చేయకూడదు.

సూర్యరశ్మి నుంచి చర్మాన్ని కాపాడుకోవాలి.

టాటూ వేయించుకునే 24 గంటల ముందు ఆల్కహాల్ లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించకూడదు.

అపాయింట్‌మెంట్‌కు ముందు బాగా తినాలి.

టాటూ వేసిన తర్వాత తీసుకోవలసిన జాగ్రత్తలు

టాటూ వేసిన తర్వాత 10 రోజుల వరకు వ్యాయామం మరియు క్రీడలకు దూరంగా ఉండాలి. మూడు వారాల వరకు స్విమ్మింగ్, బీచ్‌లు, బాత్‌టబ్‌లు మరియు జాకుజీలను నివారించాలి. చర్మాన్ని ఎల్లప్పుడూ తేమగా ఉంచుకోవాలి. టాటూ ఆర్టిస్ట్ ఇచ్చిన సూచనలను పాటించాలి.

టాటూలు సురక్షితమేనా?

సరైన పద్ధతిలో, తగిన జాగ్రత్తలతో టాటూలు వేయించుకుంటే సురక్షితమే. టాటూ వేసే స్టూడియో పరిశుభ్రంగా ఉండాలి. రంగుల్లో కొన్ని రంగులు అలెర్జీ కారకాలను కలిగి ఉంటాయి. కాబట్టి రంగు టాటూ వేయించుకునే ముందు జాగ్రత్తగా ఉండాలి. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు టాటూ వేయించుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి.

ఏ టాటూలు ఎక్కువగా నొప్పి కలిగిస్తాయి?

వేళ్ళపై, అరచేతుల్లో, పాదాలపై, మోకాళ్ళపై, మోచేతులపై, వెన్నెముకపై మరియు నడుముపై వేసే టాటూలు ఎక్కువగా నొప్పిని కలిగిస్తాయి. ముంజేతులు మరియు పక్కటెముకలపై వేసే టాటూలు తక్కువ నొప్పిని కలిగిస్తాయి.

టాటూలు వెలిసిపోకుండా ఎలా నివారించాలి?

కాలక్రమేణా టాటూ సిరా విచ్ఛిన్నమవుతుంది. టాటూలు వాటి సంతృప్తతను మరియు స్పష్టతను కోల్పోతాయి. సూర్యరశ్మి, సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం, టాటూ వేసే ప్రదేశం మరియు పరిమాణం వంటి అంశాలు కూడా టాటూ వెలిసిపోవడానికి కారణమవుతాయి. టాటూ వేసిన తర్వాత సన్‌స్క్రీన్ రాసుకోవడం వల్ల రంగు మారకుండా కాపాడుకోవచ్చు. కీళ్ళు మరియు చర్మపు ముడతలు దగ్గర చిన్న టాటూలు వేయించుకోకపోవడం మంచిది.

ప్రస్తుతం ఏ టాటూలు ఎక్కువగా ప్రాచుర్యంలో ఉన్నాయి?

యువత సాధారణంగా సన్నని గీతలతో ఉండే పాతకాలపు టాటూలను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. సైబర్ సిగిల్స్ కూడా ప్రస్తుతం చాలా ప్రాచుర్యం పొందాయి. ప్రస్తుత ట్రెండ్ ఏమిటంటే టాటూలను ప్రదర్శన కోసం కాకుండా సొంత సంతృప్తి కోసం వేయించుకుంటున్నారు.

పిల్లలు ఇలా ప్రవర్తిస్తుంటే... అర్థం ఏమిటో తెలుసా?



ప్రతి ఇంట్లో పిల్లలు అల్లరి చేయడం సాధారణమే...

పిల్లల అల్లరిని నియంత్రించడానికి తల్లిదండ్రులు కోప్పడటమూ తెలిసిందే...

కొందరు తల్లిదండ్రుల తీరును బట్టి పిల్లలు ఎలా ప్రవర్తిస్తారనేది తేల్చి చెబుతున్న మానసిక నిపుణులు

పిల్లలు అన్నాక అల్లరి చేయడం మామూలే. చాలా మంది తల్లిదండ్రులు పిల్లల అల్లరిని కట్టడి చేయడానికి ఏదో రకంగా ప్రయత్నాలు చేస్తుంటారు. కొందరైతే మరీ తిట్టడం, కొట్టడం వరకు వెళుతుంటారు. అయితే, ఇలా తిట్టడం, కొట్టడం వల్ల పిల్లల ప్రవర్తనలో కొన్ని రకాల మార్పులు వస్తాయని పిల్లల మానసిక నిపుణులు చెబుతున్నారు. అత్యంత కఠినం (స్ట్రిక్ట్)గా వ్యవహరించే వారి పిల్లల్లో ప్రమాదకరమైన ప్రవర్తన అలవడుతుందని హెచ్చరిస్తున్నారు. పిల్లలపై తీవ్ర ఒత్తిడి, కఠినంగా వ్యవహరిండం వల్ల ఈ కింది లక్షణాలు ఏర్పడుతాయని సూచిస్తున్నారు.

పిల్లల్లో మూడ్ స్వింగ్స్ సమస్య

పిల్లల పట్ల తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరిస్తూ ఉంటే... పిల్లల్లో మూడ్ స్వింగ్స్ సమస్య తలెత్తుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉద్వేగాలను నియంత్రణలో ఉంచుకోలేకపోతారని... ఉన్నట్టుండి కోపగించుకోవడం, గట్టిగా అరవడం వంటి లక్షణాలు పెరిగిపోతాయని స్పష్టం చేస్తున్నారు.

అన్నీ దాచిపెట్టే అలవాటు

తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరిస్తే... వారికి భయపడి అన్ని విషయాలను దాచిపెట్టే అలవాటు పెంచుకుంటారని నిపుణులు చెబుతున్నారు. మంచి అయినా, చెడు అయినా ఓపెన్ గా చెప్పడానికి ఇష్టపడని వ్యక్తులుగా మారతారని స్పష్టం చేస్తున్నారు.

ఎదురుతిరిగే మనస్తత్వం

పిల్లలపై తీవ్రంగా ఒత్తిడి పెడితే, రూల్స్ పెడుతూ ఉంటే... ఎదురుతిరగడం, ఎదురు ప్రశ్నించడం మొదలవుతుందని నిపుణులు తేల్చి చెబుతున్నారు. తమ జీవితంపై పెత్తనం ఏమిటనే స్థాయికి ఇది చేరవచ్చని హెచ్చరిస్తున్నారు.

ఆత్మవిశ్వాసం లేమి...

తల్లిదండ్రుల కఠిన ప్రవర్తన వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం లోపిస్తుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అందువల్ల పిల్లలను తరచూ తిట్టడం, చెప్పినట్టు వినడం లేదని, ఆశించినట్టుగా చదవడం లేదని అతిగా ఒత్తిడి చేయడం మంచిది కాదని స్పష్టం చేస్తున్నారు.

మానసికంగా ఆందోళన(యాంగ్జైటీ)కి లోనవడం...

ఏవైనా చిన్న తప్పులు చేసినా తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరించడం వల్ల పిల్లలు తీవ్ర మానసిక ఆందోళనకు (యాంగ్జైటీ)కి లోనవుతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది దీర్ఘకాలంలో ప్రమాదకరంగా పరిణమిస్తుందని పేర్కొంటున్నారు.

ఎవరితోనూ కలవలేకపోవడం...

తల్లిదండ్రుల కఠిన ప్రవర్తన వల్ల పిల్లలు ఎవరితోనూ కలవక,

ఒంటరితనాన్ని ఇష్టపడేవారిగా ఁ

తయారవుతారని నిపుణులు చెబుతున్నారు. స్నేహితులనూ దూరం చేసుకుంటారని, భవిష్యత్తులో ఇంట్రావర్టులుగా మారతారని హెచ్చరిస్తున్నారు.

ప్రోత్సాహం లేక వెనుకబడిపోవడం

తరచూ ఇది చేయలేదు, అది చేయలేదు, సరిగా చదవడం లేదంటూ తీవ్రంగా ఒత్తిడి చేసే తల్లిదండ్రుల వల్ల పిల్లల్లో మోటివేషన్ లేకుండా పోతుందని నిపుణులు చెబుతున్నారు. పిల్లలకు ప్రోత్సాహం కరవై దేనిపైనా దృష్టిపెట్టక వెనుకబడిపోతుంటారని హెచ్చరిస్తున్నారు.

అరేబియా రహదారి!

భారత్-ఒమన్ బంధానికి శతాబ్దాల చరిత్ర ఉంది. రుతుపవనాల గాలులను నమ్ముకుని గుజరాత్, ఒమన్ నావికులు కచ్ నుంచి మస్కట్ వరకు కలప, వస్త్రాలు, ఖర్జూరాలు, గుర్రాల వ్యాపారం చేసేవారు. ఆ పాత దారిని గుర్తు చేస్తూ, అజంతా చిత్రాల్లోని ఐదో శతాబ్దపు నౌక నమూనాలో ఇంజిన్ లేకుండా, మేకులు లేకుండా, కొబ్బరి పీచు తాళ్లతో కుట్టిన 'ఐఎన్ఎస్వీ కౌండిన్య' ఈ ఏడాది జనవరి 14న మస్కట్ చేరింది. డిసెంబర్ 29న పోరుబందర్‌లో బయల్దేరి 17 రోజులు అరేబియా సముద్రంపై సాగిన ఈ ప్రయాణం, రెండు దేశాల దౌత్య బంధానికి 70 ఏళ్లు నిండిన వేళ ఒక అర్థవంతమైన సంకేతం. ఈ చరిత్రకు అధునిక చట్టబద్ధతను ఇచ్చింది సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (సెపా). గత డిసెంబర్ 18న మస్కట్‌లో ప్రధాని మోదీ సమక్షంలో సంతకమైన ఈ ఒప్పందం జూన్ 1నుంచి అమల్లోకి వచ్చింది. ఒమన్ తన సుంకాల విభాగాల్లో 98.08 శాతంపై సున్నా సుంకం ఇచ్చింది. ఇది మన ఎగుమతుల విలువలో 99.38 శాతానికి వర్తిస్తుంది. గతంలో కేవలం 15.3 శాతం ఎగుమతులకే సుంకం లేని ప్రవేశం ఉండేది. వస్త్రాలు, ఇంజినీరింగ్ వస్తువులు, ఔషధాలు, రత్నాభరణాలు, ప్రాసెస్డ్ ఆహారం, వాహనాలకు లాభం కలుగుతుంది. సేవల రంగంలో 127 ఉప విభాగాలను ఒమన్ తెరిచింది. గల్ఫ్ దేశాల్లో ఇంత విస్తృత అవకాశం మరెవరూ ఇవ్వలేదు. భారత్ మాత్రం పాడి, నిత్యావసరాలు, బంగారం విషయంలో జాగ్రత్త పాటించింది. అయితే వాణిజ్యం ఏకపక్షంగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో 11.19 బిలియన్ డాలర్ల వాణిజ్యంలో మన ఎగుమతులు సుమారు 4 బిలియన్లు కాగా, దిగుమతులు 7 బిలియన్లకు పైమాటే, అందులో ఎక్కువ చమురే. ఈ లోటును తగ్గించుకోవడానికి ఒప్పందం మంచి అవకాశం. ఒప్పందం ఎలా పనిచేస్తోందో సమీక్షించేందుకు డిసెంబర్ 2-3 తేదీల్లో న్యూఢిల్లీలో ఇరుదేశాల మంత్రుల స్థాయి భేటీ జరగనుంది. కాగితంపై ఉన్న రాయితీలు నిజంగా ఎగుమతిదారుల చేతికి అందుతున్నాయా, ప్రక్రియాపరమైన అడ్డంకులు ఎక్కడ ఎదురవుతున్నాయన్నదే అక్కడ ప్రధాన చర్చాంశం కావాలి.

ఒమన్‌లో సుమారు 6.77 లక్షల మంది భారతీయులు ఉన్నారు. వారిలో దాదాపు 5.2 లక్షల మంది వర్క్ వీసాలపై పనిచేస్తున్నారు. వైద్యులు, ఇంజినీర్లు, ఉపాధ్యాయులు, అకౌంటెంట్లు, దుకాణదారులు, నిర్మాణ కార్మికులు వీరిలో ఉన్నారు. రెండు శతాబ్దాలకు పైగా అక్కడ స్థిరపడిన వర్తక కుటుంబాలూ ఉన్నాయి. 6,000కు పైగా భారతీయ సంస్థలు పనిచేస్తున్నాయి. ఏటా సుమారు 2 బిలియన్ డాలర్లు స్వదేశానికి వస్తున్నాయి. అధునిక ఒమన్ నిర్మాణంలో భారతీయుల చెమట ఉందని మస్కట్ స్వయంగా అంగీకరించింది. ఒమన్ ప్రత్యేకత, మార్పును తనదైన నిదానమైన పద్ధతిలో స్వీకరించడం. ఆకాశహర్మ్యాల హంగామా వెంట పడలేదు, కోటలు, సంత వీధులు చెక్కుచెదరలేదు. అయినా ఆర్థిక వ్యవస్థ మారింది. చమురేతర రంగాల వాటా జీడీపీలో దాదాపు 70 శాతానికి చేరింది. కానీ ప్రభుత్వ ఆదాయంలో 80 శాతం ఇంకా చమురు, గ్యాస్ నుంచే వస్తోందని ఐఎంఎఫ్ చెబుతోంది. అందుకే 2028 నుంచి గల్ఫ్‌లో తొలిసారిగా వ్యక్తిగత ఆదాయపు పన్ను విధించబోతోంది. 42,000 రియాళ్లకు మించిన ఆదాయంపై 5 శాతం పన్ను ఉంటుంది, జనాభాలో 99 శాతం మందికి మినహాయింపు దక్కుతుంది. విదేశాంగ విధానంలోనూ ఇదే విజ్ఞత కనిపిస్తుంది. ఒమన్ అందరితోనూ మాట్లాడుతుంది. ఫిబ్రవరిలో అమెరికా-ఇరాన్ చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తూ ఒప్పందం దగ్గరలో ఉందని భావించిన మరుసటి రోజే, ఫిబ్రవరి 28న యుద్ధం మొదలైంది. ఆ తర్వాత తన ఓడరేవులపై ఇరాన్ దాడులను, అమెరికా అనుమానాలను, ట్రంప్ హెచ్చరికలను ఎదుర్కొంటూనే శాంతి మార్గాన్ని వీడలేదు. విదేశీయుల తరలింపుకు కేంద్రంగా నిలిచింది. ఈ తటస్థత ఇప్పుడు స్వతంత్ర వ్యూహంగా, విభిన్న భాగస్వామ్యాల వైపు అడుగులుగా మారుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ సమతుల్యతకు అతి పెద్ద పరీక్ష హార్ముజ్ జలసంధి. ఇరాన్ దాన్ని 'శత్రు' నౌకలకు మూసేసింది, మేలో రుసుములు వసూలు చేసే సొంత అథారిటీని ఏర్పరచింది. జూన్ 17న ఇస్లామాబాద్ ఒప్పందంతో కొద్దిగా తెరుచుకున్నా, జూలై 8న కాల్పుల విరమణ కుప్పకూలింది. అమెరికా మళ్లీ నౌకా దిగ్బంధం విధించింది. నేడు ఓడలు ఒమన్ జలాల్లోని అమెరికా సమన్వయ మార్గంలో, లేదా ఇరాన్ అదుపులోని ఉత్తర మార్గంలో వెళ్తున్నాయి. రాకపోకలు యుద్ధానికి ముందుతో పోలిస్తే ఇప్పటికీ సుమారు 65 శాతం తక్కువ. ఆగస్టులో ఒమన్-ఇరాన్ తాత్కాలిక ఉమ్మడి కారిడార్‌కు, మందుపాతరల తొలగింపునకు అంగీకరించినా శాశ్వత పరిష్కారం లేదు. నవంబర్ 17న ఇరాన్, ఒమన్ విదేశాంగ మంత్రుల భేటీలోనూ ఒప్పందం కుదరలేదు. భారత్‌కు ఇది దూరపు వార్త కాదు. మన ముడి చమురులో సగం, వంటగ్యాస్‌లో దాదాపు 90 శాతం హార్ముజ్ మీదుగానే వస్తాయి. ప్రత్యామ్నాయాల వల్ల ఇప్పుడు 70 శాతం చమురు జలసంధి బయటి మార్గాల్లో వస్తోంది, గతంలో ఇది 55 శాతం. నవంబర్ 16న ముసందమ్ తీరంలో 'తారా గ్యాస్' ట్యాంకర్‌పై జరిగిన దాడి మానవ నష్టాన్ని మళ్లీ గుర్తు చేసింది. అందులోని 24 మంది భారతీయుల్లో 21 మందిని ఖసాబ్‌కు చేర్చారు, ఇద్దరు ఆసుపత్రిలో ఉన్నారు. సహాయం చేసిన ఒమన్‌కు భారత్ కృతజ్ఞతలు తెలిపింది. అయినా ఒమన్ మనకు ఉపశమన ద్వారంగా మారింది. అక్కడి నుంచి దిగుమతులు గత ఏప్రిల్‌లో 430 మిలియన్ డాలర్లుండగా ఈ ఏప్రిల్‌లో దాదాపు 1.5 బిలియన్లకు పెరిగాయి. సోహార్ ఓడరేవు కంటైనర్ రద్దీ ఈ ఏడాది తొలి అర్ధభాగంలో 40 శాతం పెరిగింది. దుక్మ్, సలాలా ఓడరేవులు జలసంధికి చాలా దూరంలో ఉన్నాయి, 2018 నుంచే దుక్మ్‌లో భారత్‌కు రవాణా సౌకర్యం ఉంది. అక్కడ ఏసీఎంఈ చేపట్టిన 2.5 బిలియన్ డాలర్ల గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు ఒక నమూనా. లాజిస్టిక్స్, నౌకా మరమ్మతులు, గ్రీన్ ఇంధనాలు, ఆహార భద్రతలో భారత పెట్టుబడులు మనకు సరఫరా భద్రతనూ, ఒమన్‌కు ఎగుమతి పరిశ్రమలనూ ఇస్తాయి. 'ఒమన్ విజన్ 2040', 'వికసిత్ భారత్ 2047' నినాదాలుగా అనిపించినా, రెండు దేశాల నేతలు వాటిని ముడిపెట్టారు. అరేబియా సముద్రం అడ్డుగోడ కాదు, అది రహదారి. సెపా ఆ రహదారికి ఆహ్వానం. కానీ ఒప్పందాలు కాగితాలపై మిగిలిపోతే చరిత్రలో ఒక తేదీగా మాత్రమే నిలుస్తాయి. కౌండిన్య మాదిరిగా గాలిని నమ్మి సాహసంతో ముందుకు కదిలినప్పుడే ఆ రహదారి మన ఎగుమతులకు, పెట్టుబడులకు, ఉపాధికి దారి అవుతుంది. అవకాశం ఉంది, ఇక సాహసమే మిగిలింది!

పనికొచ్చే పలుకు



కష్టమైన పనిని వాయిదా వేయొద్దు!

విజయ సాధనకు ఎక్కువ గంటలు పనిచేయడమే కాదు, చేసే పనిలో స్పష్టత, సమయపాలన, క్రమశిక్షణ ఉండాలి. రోజులో అత్యంత కష్టమైన పనిని వాయిదా వేయకుండా ముందుగా పూర్తి చేయడం అలవాటు చేసుకుంటే ఉత్పాదకత పెరుగుతుంది. ప్రముఖ ఆర్కిటెక్ట్, 'స్టూడియో ఐవీ డిజైన్స్' వ్యవస్థాపకురాలు వందనా ధావన్ నక్షేనా తన అనుభవాలతో చెప్పే మాట ఇది. 'మండే మోటివేషన్' సిరీస్‌లో భాగంగా 'మింట్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె కెరీర్, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిగత క్రమశిక్షణ, విజయానికి అనుసరించే పద్ధతుల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

కష్టమైన పనిని వాయిదా వేయొద్దు

చాలామంది ఆఫీసుకు వెళ్లగానే సులభమైన పనులను పూర్తి చేయడానికి ప్రాధాన్యతనిస్తారు. కానీ వందన మాత్రం దీనికి భిన్నంగా ఆలోచిస్తారు. ప్రతిరోజూ చేయాల్సిన పనుల జాబితా తయారు చేసుకుని, అందులో అత్యంత కష్టమైన, కీలకమైన పనిని ముందుగా పూర్తి చేస్తారు. దీనినే 'ఈట్ ది ఫ్రాగ్' సూత్రం అంటారు. కష్టమైన పనిని మొదటే పూర్తి చేయడంవల్ల మిగిలిన రోజంతా ఒత్తిడి తగ్గి, ఇతర పనులపై మెరుగైన దృష్టి పెట్టవచ్చు.

కెరీర్ ప్రారంభంలో బిల్డర్లు, డెవలపర్లతో పనిచేసినప్పుడు నిర్మాణాల్లో స్థానిక సంస్కృతి, ప్రాంతీయ ప్రత్యేకతలకు తగిన ప్రాధాన్యత లేదని ఆమె గుర్తించారు. ఈ ఆలోచనే 'స్టూడియో ఐవీ డిజైన్స్' ఏర్పాటుకు ప్రేరణగా నిలిచింది. ఒక భవనం కేవలం అందంగా ఉంటే సరిపోదని, అది నిర్మితమైన ప్రాంతపు సంస్కృతి, పరిసరాలు, ప్రజల భావోద్వేగాలను ప్రతిబింబించాలని నమ్ముతారు. యువత ఇతరులను అనుకరించడం కంటే తమలోని ప్రత్యేకతను గుర్తించి దానిని అభివృద్ధి చేసుకోవాలని ఆమె సూచిస్తున్నారు.

గురువు అంటే ఒక్కరే ఉండాల్సిన అవసరం లేదు

తనకు ప్రత్యేకంగా ఒక మెంటార్ లేరని, ఇతరులను నిశితంగా పరిశీలిస్తూ వారిలోని మంచి లక్షణాలను నేర్చుకోవడం ద్వారా ఎదిగానని వందన చెబుతున్నారు. తన తల్లిదండ్రుల నిజాయతీ, కష్టాలను ఎదుర్కొన్న తీరు తనకు జీవితంలో ఎన్నో పాఠాలు నేర్పాయని గుర్తుచేసుకున్నారు. అలాగే కెరీర్ ప్రారంభంలో తన బాస్ చెప్పిన రెండు విషయాలను ఇప్పటికీ పాటిస్తున్నారు. చేసే పనికి పూర్తి బాధ్యత తీసుకోవడం, సొంత సిద్ధాంతాలకు కట్టుబడి ఉండటం. ఇవి వృత్తిపరమైన ఎదుగుదలకు ఎంతో అవసరమని ఆమె అభిప్రాయం.

ఎంత బిజీగా ఉన్నా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని వందన సూచిస్తున్నారు. ఉదయం నిద్రలేవగానే సూర్యరశ్మిలో కొంతసేపు గడపడం, అరగంట నడవడం, ధ్యానం చేయడం ఆమె దినచర్యలో భాగం. ప్రకృతితో కొంత సమయం గడపడం, శారీరక శ్రమకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల రోజంతా ఉత్సాహంగా ఉండగలుగుతున్నానని చెబుతున్నారు. వ్యక్తిగత ఎదుగుదల, నాయకత్వ లక్షణాల కోసం యువత తప్పక చదవాల్సిన నాలుగు పుస్తకాలను ఆమె సూచిస్తున్నారు. అవి 'ఇకిగాయ్', 'ది సీక్రెట్', డేల్ కార్నెగీ రాసిన 'హౌ టు విన్ ఫ్రెండ్స్ అండ్ ఇన్‌ఫ్లుయెన్స్ పీపుల్', మిచెల్ ఒబామా ఆత్మకథ 'బికమింగ్'. వీటితో పాటు కొత్త విషయాలను తెలుసుకోవడం, పుస్తకాలు చదవడం, విభిన్న వ్యక్తులతో సంభాషించడం నిరంతర అభ్యాసానికి దోహదపడతాయని ఆమె చెబుతున్నారు. విజయం అనేది ఒక్కరోజులో సాధించేది కాదు. ప్రతిరోజూ కష్టమైన పనిని పూర్తి చేయడం, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, బాధ్యతగా వ్యవహరించడం, కొత్త విషయాలను నేర్చుకోవడం వంటి చిన్న అలవాట్లే కాలక్రమంలో గొప్ప ఫలితాలను అందిస్తాయి.

'హిమాలయ' దృఢబంధం!

ఒక ఉద్యమం ప్రభుత్వాన్ని కూల్చడం ప్రపంచంలో కొత్తేమీ కాదు. కానీ ఆ ఉద్యమం నుంచి వచ్చిన నాయకుడు అధికారం చేపట్టాక తన తొలి రాజనీతి అడుగును ఎటువైపు వేస్తాడన్నదే అసలు పరీక్ష. నేపాల్ ప్రధాని బాలేంద్ర షా ఆ పరీక్షలో భారత్‌వైపే నడిచారు. గత సెప్టెంబర్‌లో విద్యార్థుల ఆందోళనగా మొదలై యువత విప్లవంగా మారిన ఉద్యమం పాత ప్రభుత్వాన్ని పడగొట్టింది. మధ్యంతర బాధ్యతలను సుశీలా కర్కి చేపట్టారు, ఆమె నేపాల్ తొలి మహిళా ప్రధానిగా ప్రమాణం చేశారు. తర్వాత మార్చి 5న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాపర్ నుంచి రాజకీయ నేతగా మారిన షా పార్టీ రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ (ఆర్ఎస్పీ) ఘన విజయం సాధించింది. ఆయన సొంత నియోజకవర్గం ఝాపాలో నాలుగుసార్లు ప్రధానిగా పనిచేసిన కేపీ శర్మ ఓలిని భారీ తేడాతో ఓడించారు. మార్చి 27న ప్రమాణ స్వీకారం చేసినప్పుడు షా వయసు 35 ఏళ్లు. పాత పార్టీలను ప్రజలు తిరస్కరించారన్న సందేశం ఆ ఫలితాల్లో స్పష్టంగా వినిపించింది. అలాంటి నేత ఇప్పుడు ఢిల్లీ వచ్చి, భారత్-నేపాల్ బంధం చారిత్రక, సాంస్కృతిక, నాగరికత బంధాలతో ముడిపడి "హిమాలయాల అంత దృఢమైనది" అని ప్రకటించారు. ఐక్యరాజ్య సమితిలో ప్రసంగించిన అతి పిన్న వయస్కులైన ప్రధానుల్లో ఒకరిగా న్యూయార్క్ వెళ్లి వచ్చాక, ద్వైపాక్షిక పర్యటనకు ఎంచుకున్నది భారతదేశాన్నే. ఇది ఆషామాషీ నిర్ణయం కాదు. గతంలో ఓలి తన పదవీకాలంలో బీజింగ్‌ను తొలి గమ్యంగా ఎంచుకున్నారు. ప్రచండ సహా కొందరు నేపాలీ నేతలు తమ సొంత ప్రయోజనాల కోసం చైనా ఎజెండాతో జత కలిశారన్నది భారత అంచనా. భారత్‌తో ఉన్న పాత భౌగోళిక అనుబంధాలను బలపరచుకోవడానికి బదులు చైనాను ప్రత్యామ్నాయంగా చూడటం పొరుగు దేశాల్లో పెరిగింది. ఆర్థిక ప్రాజెక్టులు, సాంస్కృతిక మార్పిడులతో నేపాల్‌లో చైనా ప్రభావం పెరగడంతో, ఢిల్లీ కూడా సంబంధాలను చల్లబరిచింది. ఆ మంచు కరుగుతోంది!

ఈ మార్పుకు కారణాలు రెండు. మొదటిది, తరం మారడం. శ్రీలంక, బంగ్లాదేశ్, ఆ తర్వాత నేపాల్‌లో యువ నాయకత్వం ముందుకొచ్చింది. వారికి పాత రాజకీయ లెక్కల కంటే ప్రజల అవసరాలే ముఖ్యం. రెండవది, కష్టకాలంలో భారత్ నిలబడిన తీరు. గత ఆగస్టులో హిమనదం విరిగిపడి రసువా-భోటేకోశి ప్రాంతంలో ఆకస్మిక వరదలు ముంచెత్తినప్పుడు, సహాయ సామగ్రితో, రక్షణ బృందాలతో మొదట చేరుకున్నది భారతే. ఆ సాయానికి షా ఇటీవల భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీతో జరిగిన భేటీలోనే కృతజ్ఞతలు తెలిపారు, ఈసారి దాన్ని మళ్లీ ఆప్యాయంగా గుర్తు చేసుకున్నారు. నేపాల్ అభివృద్ధికి భారత్ సుమారు రూ. 15,000 కోట్లకు సమానమైన నిధులిస్తామంది. యువతను దృష్టిలో ఉంచుకుని నేపాల్‌లో ఐఐటీ ఏర్పాటు చేస్తామన్న హామీ, న్యాయశాస్త్రం, సాంకేతిక విద్యలో నేపాలీ విద్యార్థులకు ఉపకార వేతనాలు ఈ పర్యటనలో కీలకమైనవి. ఐఐటీతో అనుసంధానంగా స్టార్టప్ ఇంక్యుబేటర్, ఇన్నోవేషన్ హబ్ రావచ్చన్న సంకేతాలున్నాయి. అది నేపాలీ యువతను కొత్త సాంకేతిక వ్యాపారాల్లో పోటీకి సిద్ధం చేస్తుంది. రవాణా అనుసంధానంలోనూ ముందడుగు పడింది. అయోధ్య-జనక్‌పూర్ రైలు సర్వీసును ఇద్దరు ప్రధానులూ కలిసి ప్రారంభించాలన్నది ప్రణాళిక. ఇది మత పర్యాటకానికి పెద్ద ఊతం. ఎనిమిది అవగాహన ఒప్పందాలు కుదిరాయి. ఐదు ప్రధాన అనుసంధాన, ఇంధన ప్రాజెక్టులకు అవి మార్గం వేస్తాయి. ఉపగ్రహ సాంకేతికత వంటి రంగాల్లోనూ సహకరిస్తామని భారత్ చెప్పింది. ఈ విధంగా నేపాల్‌కు భారత నైపుణ్యం అందుతుంది. భారత్‌కు వందల కిలోమీటర్ల సరిహద్దు పంచుకునే, ప్రాచీన కాలంనుంచి ఆత్మీయ బంధాలున్న పొరుగుతో భద్రతాపరమైన నమ్మకం పెరుగుతుంది.



ఉద్యమం నుంచి ఉద్భవించిన నేపాల్ యువ ప్రధాని బాలేంద్ర షా, తన తొలి ద్వైపాక్షిక పర్యటనకు ఢిల్లీనే ఎంచుకున్నారు. ఓలి, ప్రచండల కాలంలో చైనావైపు మొగ్గిన భాట్మండూ, ఇప్పుడు భారత్‌తో బంధాన్ని "హిమాలయాల అంత దృఢం" అంటోంది. వరదల్లో అండగా నిలిచిన భారత్, రూ.15,000 కోట్ల సాయం, ఐఐటీ, ఉపకార వేతనాలు, అయోధ్య-జనక్‌పూర్ రైలుతో ఈ మార్పును ఆహ్వానించింది. అయితే 25 గంటలకు కుదిరిన పర్యటన, సరిహద్దు వివాదం, నేపాల్ యువత ఆకాంక్షలు ఈ నమ్మకానికి అసలు పరీక్ష. ఇచ్చిన మాటలు సకాలంలో నెరవేరినప్పుడే ఈ "హిమాలయ రీసెట్" నిలుస్తుంది.

అయితే ఉత్సాహంలో వాస్తవాలను మరచిపోకూడదు. ఈ పర్యటన తొలుత మూడు నాలుగు రోజులుగా అనుకున్నా, చివరకు సుమారు 25 గంటలకు కుదించారని వార్తలు వచ్చాయి. అంటే సంబంధాలు సాధారణ స్థితికి వచ్చాయి కానీ, లోతైన నమ్మకం ఇంకా పూర్తిగా ఏర్పడలేదనే సూచన కనిపిస్తోంది. షా ప్రధాని అయ్యాక దాదాపు ఎనిమిది నెలలు విదేశీ పర్యటనలకు దూరంగా ఉన్నారు. జూన్‌లో ఆయన విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్ ఢిల్లీ, బీజింగ్ రెండింటినీ వరుసగా సందర్శించారు. అంటే కొత్త ప్రభుత్వం ఇద్దరు పెద్ద పొరుగు దేశాల మధ్య సమతుల్యత కోరుకుంటోంది. భారత్ దాన్ని అర్థం చేసుకోవాలి. సరిహద్దు వివాదం ఇంకా మిగిలే ఉంది, దీనిపై మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని భారత్ గతంలోనే తిరస్కరించింది. విద్యుత్ వాణిజ్యం వంటి అంశాల్లో స్పష్టత రావాలి. విమాన సర్వీసులపై కొన్ని ఆంక్షలు సడలించాలన్న నేపాల్ అభ్యర్థనపై నిర్ణయం కోసం ఎదురుచూపులున్నాయి. నేపాల్ పక్షమూ సిద్ధంగా ఉండాలి. మిస్రీతో భేటీలో షా క్రికెట్‌తో సహా క్రీడా రంగ సహకారాన్ని ప్రాధాన్యంగా ప్రస్తావించడం, వాణిజ్యం, విద్యుత్ వంటి కీలక అంశాల కంటే ముందు వచ్చిందని కొందరు విశ్లేషకులు ప్రశ్నించారు. ఇంకా ముఖ్యంగా, ఈ యువ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించిన తరం ఉద్యోగాలు, అవినీతి రహిత పాలన, వేగవంతమైన అభివృద్ధిని కోరుకుంటోంది. వారికి ఒప్పందాల ప్రకటనల కంటే ఫలితాలు కావాలి. ఐఐటీ ఎప్పటికి వస్తుందో, రైలు ఎంత మందికి ఉపయోగపడుతుందో, ఉపకార వేతనాలు ఎంత మందికి దక్కుతాయో వారు లెక్కిస్తారు. భారత్ కూడా దీన్ని చైనాపై గెలుపుగా చూడకూడదు. రెండు పెద్ద దేశాల మధ్య సమతుల్యత పాటించడం నేపాల్ భౌగోళిక అవసరం. ఆ స్పృహను గౌరవిస్తూ, ఇచ్చిన మాటలను సకాలంలో నెరవేర్చడమే ఢిల్లీకి ఉన్న ఉత్తమ దౌత్యం. గతంలో ప్రాజెక్టులు ఆలస్యం కావడం, చిన్న వివాదాలను నిర్లక్ష్యం చేయడం వల్లే భారత్ ఆ నమ్మకాన్ని కొంత కోల్పోయింది. ఈసారి మాటలకూ చేతలకూ మధ్య దూరం తగ్గించుకుంటే హిమాలయ బంధం ప్రకటనల్లోనే కాదు, రెండు దేశాల ప్రజల జీవితాల్లోనూ కనిపిస్తుంది. ■



ప్రశాంతమైన జీవితం కావాలంటే -ముందు చేయాల్సింది
అనవసర వ్యక్తులకు మన జీవితంలో చోటివ్వకుండా
జాగ్రత్తపడటం. తరువాత -సాధారణ విషయాలను
జాగ్రత్తగా అనుసరించడం. అంటే -కంటినిండా
నిద్రపోవాలి. సమయానికి భోజనం తినాలి. చిన్నపాటి
నడకను అనుసరించాలి. లైఫ్‌లో ఆటపాటలకు చోటిచ్చి..
సరదాగా కుటుంబంతో గడపాలి. చివరిగా.. ఒకింత
ఏకాంతం మీ జీవితంలోకి తెచ్చుకోవాలి. ప్రశాంతమైన
జీవితం అంటే ఇదే. నిజానికి ఇవన్నీ చిన్న విషయాలే..
ఆచరించటమే అసలు విషయం!

-మహాదేవ

చింతల్లో చింతలు

పర్వత శిఖరంపై చదరంగం



చదరంగం ఆడటానికి ఓ మంచి ప్రదేశం వెతుక్కోవడం సహజం. కానీ ఇద్దరు అమెరికా స్నేహితులు మాత్రం ఏకంగా 20,593 అడుగుల ఎత్తులోని పర్వత శిఖరాన్ని ఎంచుకున్నారు. ఈక్వెడార్‌లోని చింబొరాజో పర్వతాన్ని అధిరోహించిన ఆడమ్ వైనింగర్ (32), జాషువా హోస్ట్ (44) అక్కడ చదరంగం ఆడి గిన్నిస్ ప్రపంచ రికార్డు సృష్టించారు. మార్చి 31న సాధించిన ఈ ఘనతతో అత్యంత ఎత్తులో బోర్డ్ గేమ్ ఆడిన వ్యక్తులుగా గుర్తింపు పొందారు. గతంలో బ్రిటన్‌కు చెందిన ఇద్దరు 20,393 అడుగుల ఎత్తులో నెలకొల్పిన రికార్డును వీరు 200 అడుగులతో అధిగమించారు. వాతావరణం అనుకూలించక గతంలో విఫలమైనా పట్టుదలతో లక్ష్యాన్ని చేరుకున్నారు. తమ రికార్డును ఎవరైనా అధిగమిస్తే మరో 200 అడుగుల ఎత్తుకు వెళ్లి మళ్లీ రికార్డు సృష్టిస్తామని ప్రకటించడం విశేషం!

“ఆట హాస్యాస్పదంగా మారింది”..

వైభవ్ రికార్డుపై మంజ్రేకర్ సంచలన వ్యాఖ్యలు

53 బంతుల్లో 204 పరుగులు చేసిన వైభవ్ సూర్యవంశీ

వైభవ్ ప్రతిభను కొనియాడిన మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్

వైట్ బాల్ క్రికెట్ హాస్యాస్పద స్థితికి చేరిందంటూ కామెంట్స్

ఆట పూర్తిగా బ్యాటర్ల వైపే మొగ్గుచూపుతోందని ఆందోళన

కేవలం బ్యాటింగ్ మాత్రమే క్రికెట్ కాదంటూ ఎక్స్‌లో పోస్ట్





యువ బ్యాటింగ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ యూఏఈపై 53 బంతుల్లోనే 204 పరుగులు బాది సృష్టించిన విధ్వంసంపై భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. వైభవ్ అసాధారణ ప్రతిభను ప్రశంసిస్తూనే, ప్రస్తుత పరిమిత ఓవర్ల క్రికెట్ (వైట్ బాల్ క్రికెట్) ఎంత హాస్యాస్పదమైన స్థితికి చేరుకుందో చెప్పడానికి ఈ ఇన్నింగ్స్ నిదర్శనమని అభిప్రాయపడ్డాడు. ఆట పూర్తిగా బ్యాటర్ల వైపే మొగ్గుచూపుతోందని ఆందోళన వ్యక్తం చేశాడు.

దోహా వేదికగా జరిగిన ఏసీసీ రైజింగ్ స్టార్స్ ఆసియా కప్‌లో భాగంగా భారత్-ఎ తరపున ఆడిన వైభవ్, 7 ఫోర్లు, 28 సిక్సర్లతో 384.90 స్ట్రైక్ రేట్‌తో ఈ ఘనత సాధించాడు. 28 బంతుల్లోనే సెంచరీ, 52 బంతుల్లో డబుల్ సెంచరీ చేసి లిస్ట్-ఎ చరిత్రలోనే సరికొత్త రికార్డులను నెలకొల్పిన విషయం తెలిసిందేఈ ఇన్నింగ్స్‌పై సామాజిక మాధ్యమం ‘ఎక్స్’ వేదికగా స్పందించిన మంజ్రేకర్, “వైభవ్‌లో ఏదో ప్రత్యేకత ఉంది. అందులో ఎలాంటి సందేహం లేదు.

కానీ అతడు ఆడిన ఈ ఇన్నింగ్స్ వైట్ బాల్ క్రికెట్ ఎంతటి హాస్యాస్పద దశకు చేరిందో మరోసారి గుర్తుచేసింది. అభిమానులు కోరుకునేది ఇదే అనుకోవడం పెద్ద భ్రమ. క్రికెట్ అనేది బ్యాట్, బంతి రెండింటికీ సమానమైన ఆట.. కేవలం బ్యాటింగ్‌కు మాత్రమే కాదు” అని పేర్కొన్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో బౌలర్లకు ఎలాంటి రక్షణ లేకుండా పోతోందన్న చర్చకు మంజ్రేకర్ వ్యాఖ్యలు మరింత ఆజ్యం పోశాయి.

ఐపీఎల్ 2027 వేలం కోసం 1,220 మంది ఆటగాళ్లతో రిజిస్టర్ విడుదల.. అందుబాటులో 66 స్లాట్లు మాత్రమే!

- **డిసెంబర్ 16న గోవాలో జరగనున్న వేలంలో 66 స్లాట్ల భర్తీ**
- **రిజిస్టర్‌లో అత్యధికంగా 994 మంది అన్‌క్యాప్డ్ ఆటగాళ్లు**
- **లక్నో వద్ద అత్యధికంగా రూ.47.45 కోట్లు.. గుజరాత్ వద్ద అత్యల్పంగా రూ.8.75 కోట్లు**
- **ఆటగాళ్ల తుది వేలం జాబితా డిసెంబర్ 4న విడుదల**



ఐపీఎల్ 2027 సీజన్ కోసం నిర్వహించే మినీ వేలం సందడి మొదలైంది. ఈ వేలం కోసం మొత్తం 1,220 మంది ఆటగాళ్లు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు ఐపీఎల్ నిర్వాహకులు తాజాగా ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 16న గోవా వేదికగా ఈ వేలం జరగనుండగా, పది ఫ్రాంచైజీలు కేవలం 66 ఖాళీలను మాత్రమే భర్తీ చేయనున్నాయి.ఈసారి విడుదలైన ఆటగాళ్ల రిజిస్టర్‌లో 939 మంది భారత ఆటగాళ్లు, 281 మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. ఇప్పటికే ఫ్రాంచైజీలు 184 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకోగా, మిగిలిన 66 స్లాట్లలో గరిష్ఠంగా 25 స్థానాలను మాత్రమే విదేశీ ఆటగాళ్లతో భర్తీ చేసే అవకాశం ఉంది. ఈ జాబితాలో అన్‌క్యాప్డ్ ఆటగాళ్లదే హవా నడుస్తోంది. మొత్తం 994 మంది అన్‌క్యాప్డ్ (అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడని) ఆటగాళ్లు రిజిస్టర్ చేసుకోగా, 184 మంది క్యాప్డ్ ఆటగాళ్లు, 42 మంది అసోసియేట్ దేశాల ఆటగాళ్లు ఉన్నారు.విదేశీ ఆటగాళ్లలో అత్యధికంగా ఆస్ట్రేలియా నుంచి 53 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఆ తర్వాత దక్షిణాఫ్రికా నుంచి 40, వెస్టిండీస్ నుంచి 36, న్యూజిలాండ్ నుంచి 25, ఆఫ్ఘనిస్థాన్ నుంచి 23, శ్రీలంక నుంచి 21 మంది ఆటగాళ్లు ఉన్నారు. అసోసియేట్ దేశాల్లో అమెరికా నుంచి అత్యధికంగా 13 మంది ఉండటం విశేషం.ప్రస్తుతం పది ఫ్రాంచైజీల వద్ద కలిపి వేలంలో ఖర్చు చేయడానికి రూ.295.60 కోట్ల పర్స్ మిగిలి ఉంది. లక్నో సూపర్ జెయింట్స్ వద్ద అత్యధికంగా రూ.47.45 కోట్లు ఉండగా, ఆ జట్టు 7 స్లాట్లను భర్తీ చేయాల్సి ఉంది. గుజరాత్ టైటాన్స్ వద్ద అత్యల్పంగా రూ.8.75 కోట్లు మాత్రమే ఉండగా, ఆ జట్టుకు 3 స్లాట్లు ఖాళీగా ఉన్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్ (రూ.39.50 కోట్లు), ముంబై ఇండియన్స్ (రూ.30.25 కోట్లు) అత్యధికంగా చెరో 9 మంది ఆటగాళ్లను కొనుగోలు చేయాల్సి ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ.40.15 కోట్లతో ఏడుగురిని, డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రూ.14.15 కోట్లతో ఐదుగురిని తీసుకోవాల్సి ఉంది.ఫ్రాంచైజీలు ఈ రిజిస్టర్ నుంచి తమకు ఆసక్తి ఉన్న ఆటగాళ్ల జాబితాను ఐపీఎల్ నిర్వాహకులకు పంపుతాయి. ఆ తర్వాత డిసెంబర్ 4న వేలంలో పాల్గొనే ఆటగాళ్ల తుది జాబితాను విడుదల చేయనున్నారు.

ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా దూకుడు.. పంత్, గిల్, జైస్వాల్ హవా.. టాప్-10లో మనోళ్ల జోరు



అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన టెస్ట్ ర్యాంకింగ్స్‌లో భారత బౌలింగ్ సంచలనం జస్ప్రీత్ బుమ్రా అదరగొట్టాడు. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టులో ఐదు వికెట్లతో రాణించిన బుమ్రా, ఏకంగా మూడు స్థానాలు ఎగబాకి బౌలర్ల జాబితాలో సంయుక్తంగా రెండో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇంగ్లాండ్ పేసర్ ఓలీ రాబిన్సన్‌తో కలిసి బుమ్రా రెండో స్థానంలో నిలవగా, అగ్రస్థానంలో ఉన్న ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ కంటే కేవలం 25 రేటింగ్ పాయింట్లు మాత్రమే వెనుకబడి ఉన్నాడు. మరోవైపు బ్యాటర్ల విభాగంలోనూ భారత ఆటగాళ్లు సత్తా చాటారు. న్యూజిలాండ్‌పై తొలి టెస్టులో 128 పరుగులతో మెరిసిన వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ ఆరో స్థానానికి చేరుకుని భారత్ తరపున అత్యుత్తమ ర్యాంకర్‌గా నిలిచాడు. అదే మ్యాచ్‌లో 98 పరుగులు చేసిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఏడో స్థానాన్ని, 85 పరుగులు సాధించిన యశస్వి జైస్వాల్ తొమ్మిదో స్థానాన్ని నిలబెట్టుకుని టాప్-10లో కొనసాగుతున్నారు. దీంతో టాప్-10 టెస్ట్ బ్యాటర్ల జాబితాలో ముగ్గురు భారత ఆటగాళ్లు స్థానం దక్కించుకున్నారు. మిగతా భారత బ్యాటర్లలో కేఎల్ రాహుల్ నాలుగు స్థానాలు మెరుగుపరుచుకుని 25వ స్థానానికి చేరుకున్నాడు. తొలి టెస్టులో 80 పరుగులు చేసిన దేవదత్ పడిక్కల్ ఏకంగా 15 స్థానాలు ఎగబాకి 39వ ర్యాంకును సొంతం చేసుకున్నాడు.

ఇతర జట్ల విషయానికి వస్తే.. దక్షిణాఫ్రికా కెప్టెన్ తెంబా బవుమా మూడో స్థానానికి చేరాడు. ఎనిమిది వికెట్లతో అదరగొట్టిన పేసర్ కగిసో రబాడ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలు ఎగబాకి ఆరో ర్యాంకును దక్కించుకున్నాడు.

యంగ్ హీరో మేకోవర్‌పై బిగ్ డిబేట్



సముద్ర తీరంలో పాస్టెల్ పింక్ జిప్పర్ స్విమ్‌సూట్ లో మెరిసిపో తున్న మానుషి చిల్లర్







సిద్ధి ఇద్నాని బ్రీజీ మూవ్ డ్రెస్ పర్ఫెక్ట్

యువ నటుడు విశ్వక్ సేన్ స్లిమ్ లుక్, మేకోవర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఆయన కొత్త లుక్‌పై నెటిజన్లు మీమ్స్, సెటైరికల్ కామెంట్లతో స్పందిస్తున్నారు. కొందరు సినిమా పాత్ర కోసమే ఈ మార్పు అని భావిస్తుండగా, మరికొందరు హెయిర్ స్టైలింగ్‌పై సరదాగా కామెంట్లు చేస్తున్నారు. ఇటీవల విడుదలైన ‘ఇఎన్ఇ రిపీట్’ విజయం కూడా విశ్వక్ కెరీర్‌కు ఊతమిచ్చింది.స్టార్ల అధిక బరువు లేదా స్లిమ్ లుక్ గురించి మాట్లాడేందుకు అభిమానుల్లో ఆసక్తి ఉంటుంది. ఆంధ్రావాలా సినిమా సమయంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ లుక్ గురించి ఇలానే మాట్లాడుకున్నారు. ఆ తర్వాత ఎన్టీఆర్ అధిక బరువు నుంచి బయటపడి స్లిమ్ గా మారాక కూడా అతడి గురించి చాలా మాట్లాడుకున్నారు.

ఇప్పుడు సోషల్ మీడియాలో యువనటుడు విశ్వక్ సేన్ లుక్ - మేకోవర్ గురించి చాలా చర్చ సాగుతోంది. ఇటీవల అతడి స్లిమ్ లుక్ ట్రాన్స్‌ఫర్మేషన్‌ను చూసిన నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్ చేస్తూ సోషల్ మీడియాలో ఆసక్తికరమైన చర్చకు తెరలేపారు. కొందరు ఇది సినిమా పాత్రల కోసం ట్రై చేసిన లుక్ అని పేర్కొంటుండగా...మరికొందరు లుక్‌లోని స్టైలింగ్, విగ్ - హెయిర్ ప్యాచ్‌పై సరదాగా.. సెటైరికల్‌గా స్పందిస్తున్నారు.కొందరు ఇది -గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి- తరహా లుక్‌లా ఉందని ... తొలుత చూసి బాలకృష్ణ ఏమో అనుకున్నానని రకరకాల కామెంట్లు చేసారు. మరోవైపు ఇలా సన్నగా లేదా భిన్నంగా ట్రాన్స్‌ఫర్మేషన్ అయితే ఇంట్లో వాళ్లు, బంధువులు --ఏరా చిక్కిపోయావ్.. డైట్ ఆ, డబ్బులు దాచి పెడుతున్నావా?-- అంటూ వేసే ప్రశ్నలపై ఒక నెటిజన్ ఫన్నీ కామెంట్ నెట్టింట నవ్వులు పూయిస్తోంది.సినీ నటుల మేకోవర్‌లు, గెటప్ మార్పులపై సోషల్ మీడియాలో ఎప్పటిలాగే మీమ్స్, సెటైర్లు, విశ్లేషణలు జోరుగా సాగుతున్నాయి. సినిమా ప్రాజెక్టుల కోసమే ఇలాంటి లుక్స్ ట్రై చేస్తారని కొందరు సమర్థిస్తుండగా.. నెటిజన్ల ఫన్నీ రియాక్షన్లు ఈ ట్రెండ్‌ను మరింత వైరల్‌గా మార్చాయి. విశ్వక్ సేన్ నటించిన తాజా చిత్రం ఇఎన్ఇ రిపీట్ ఇటీవల విడుదలై హిట్ కొట్టింది.

అతడి కెరీర్ కి ఇది బిగ్ బూస్ట్ అని చెప్పాలి. యువహీరో నటిస్తున్న ఇతర ప్రాజెక్టులకు ఈ విజయం ఆయువుగా ఉపయోగపడుతుంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965